# అజ్ఞానాన్ని...అజ్ఞాతాన్ని... వీడండి

- జనజీవన స్రవంతిలోకి రండి...- 14 మంది మావోయిస్టు సభ్యుల లొంగుబాటు

-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



2 లో..

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం 04, మార్చి 2025




# కందిపాడుకు కదిలిన యంత్రాంగం

- సూర్య కథనానికి స్పందన
- చేతిపంపులకు మరమ్మత్తులు
- సూర్య కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు






సూర్య

బోరు మీద ఊరు... పల్లంలో నీరు...

దాహం తీరేదెలా సారు



2 లో..

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- సూర్య దినపత్రికలో ఆదివారం ప్రచురితమైన "బోరు మీద ఊరు పల్లంలో నీరు..... దాహం తీరేదెలా సారూ" అనే కథనానికి మండల స్థాయి అధికారులు స్పందించారు.చర్ల ఎంపిడిఓ ఈదయ్య ఆదేశాలతో మండల పంచాయతీ అధికారి హజ్రత్ వలీ, మిషన్ భగీరథ ఇంట్రా విభాగం జూనియర్ ఇంజినీర్ రాము సోమవారం కందిపాడు గ్రామానికి వెళ్ళి గ్రామంలోని పరిస్థితిని సమీక్షించారు.అక్కడ నెలకొన్న తాగునీటి సమస్యను ప్రత్యక్షంగా చూసి సమస్య పరిష్కారం కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి

- ప్రభుత్వాసుపత్రిలో డెలివరీల సంఖ్య పెంచాలి
- వైద్యులు సమయపాలన పాటించాలి
- ఆసుపత్రులలో మందులు లేవంటే ఫార్మసిస్ట్ లదే బాధ్యత
- జిల్లాస్థాయి ఆసుపత్రుల ప్రగతి పై సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




2 లో..

## దర్బార్లో వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించాలి

- యూనిట్ అధికారులకు సూచించిన పి ఓ బి రాహుల్



2 లో..

## ప్రజా అర్జీలను వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రజావాణి అర్జీల కంప్యూటర్ నమోదీకరణను పరిశీలించిన జిల్లా కలెక్టర్
- ప్రజావాణిలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

2 లో..



## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163బి ఎన్ ఎస్ ఎస్ అమలు



6 లో..

## పోలీస్ సిబ్బందికి వైద్య పరిక్షలు: ఏఆర్ ఏసీపీ



8 లో..

## సీతారామ ప్రాజెక్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ సందర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

- మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకం ద్వారా 30000 ఎకరాలకు నిర్వహిస్తాము.
- దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం చిన్న చూపు.
- జలాశయ, రైల్వే, విమానాశ్రయాల కు నిధులు నామము మాత్రం.



2 లో..

అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)

-కుమ్మరిగూడెంలో నిర్మించినటువంటి ప్రతిష్టాత్మకమైన సీతారామ ప్రాజెక్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ ఆనకట్టను సోమవారం సందర్శించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. అనంతరం మండల పరిధిలో బిజీ కొత్తూరు పంప్ హౌస్ వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలలో కొన్ని వేల ఎకరాల వ్యవసాయ భూములకు సస్యశ్యామలంగా నీరు అందిస్తుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష చూపుతూ చవితి తల్లిప్రేమను చూపిస్తుందని ఆయన అన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)–** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వైద్య విధాన పరిషత్ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన జిల్లాలోని ఆసుపత్రుల ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిల లో ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్, స్కానింగ్, రక్త పరీక్షలు, సర్జరీలు దయాలసిస్, డెలివరీ లపై ఆస్పత్రులు వారీగా ప్రగతిపై ఆసుపత్రుల సూపర్డెంట్ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ఆసుపత్రులలో పారిశుధ్యం కొరకు అధునాతన యంత్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అన్ని ఆసుపత్రులలో ఈ ఎన్ టీ వైద్యం కోసం కావలసిన యంత్ర పరికరాలకు సంబంధించి నివేదికలు అందించాలన్నారు. గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వర్షాకాలంలో ఆసుపత్రుల్లో ఎక్కడైనా లీకేజీ, త్రాగునీటి సమస్య వంటి వాటిని గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఆస్పత్రిలో అవసరమైన వైద్యులు, సిబ్బందిని నియామకానికి తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రిలో అభివృద్ధి కొరకు సింగరేణి, ఐ టి సి, కేటీపీఎస్ యు నవభారత్ వంటి పరిశ్రమలు ముందుకొస్తున్నాయని, దానికి తగిన విధంగా సరైన ప్రణాళికలు రూపొందించాలని సూపర్డెంట్ లను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు మరియు సిబ్బంది సమయపాలన పాటించి, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు.సిబ్బంది హాజరు పై ఆకస్మిక తనిఖీలు చేపడతామన్నారు . నర్సింగ్ సూపర్డెంట్లు ప్రజల అవసరాలకు తగ్గట్టుగా సిబ్బందికి డ్యూటీలు వేయాలని అన్నారు. ఆసుపత్రులలో సరిపడా మందులు లేవంటే ఆసుపత్రి ఫార్మసిస్టులు దే బాధ్యత అని అన్నారు. అవసరమైన మందులకు ఎప్పటికప్పుడు ఇండెంట్లు పంపించాలని సూచించారు.ఇండెంట్లు పెట్టిన మందులు రాకపోతే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెంచి డెలివరీ ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరిగేలా చర్యలు చేపట్టాలి.ప్రభుత్వ ఆసుపత్రి కివచ్చే పేద రోగుల కు అందించే వైద్య సేవలలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా అన్ని విభాగలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఓ రవిబాబు, జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల సూపడెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కందిపాడుకు కదిలిన యంత్రాంగం ..



ఈ సందర్భంగా ఎంపిఓ మాట్లాడుతూ కందిపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన సోలార్ ఆధారిత తాగునీటి పథకం సామర్థ్యం పెంచేందుకు చర్యలు చేపడతామని అప్పటి వరకూ తాగునీటి ఎద్దడి రాకుండా ప్రత్యామ్నాయంగా గ్రామంలో పనిచేయని చేతి పంపులను మరమ్మత్తులు చేపిస్తామని తెలిపారు.ఈ వేసవిలో మండలంలోని ఏ గ్రామ పంచాయతీ పరిధిలోని ఏ గ్రామంలోనైనా తాగునీటి సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు.కందిపాడు గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను వెలుగులోకి తెచ్చి పరిష్కారం దిశగా కృషి చేసిన సూర్య దినపత్రికకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# అజ్ఞానాన్ని...అజ్ఞాతాన్ని... వీడండి

**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)–** అజ్ఞానాన్ని...అజ్ఞాతాన్ని... ఆయుధాలను వీడి మావోయిస్టులు స్వచ్ఛందంగా జనజీవన స్రవంతిలో కలవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపునిచ్చారు. హేమచంద్రాపురంలోని జిల్లా సాయుధ దళ పోలీసు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలపై నమ్మకం సన్నగిల్లిన 5గురు దళ కమండర్లు, 9 మంది దళ సభ్యులు మొత్తంగా 14 మంది లొంగిపోయారని తెలిపారు. జిల్లా పోలీసులు నిర్వహిస్తున్న 'ఆపరేషన్ చేయూత' కార్యక్రమాల ద్వారా ఆకర్షితులైన మావోయిస్టు పార్టీ సభ్యులు లొంగుబాటు బాట పడుతున్నారని ఆయన తెలిపారు. జిల్లా పోలీసులు, సిఆర్పీఎఫ్ 81, 141 బెటాలియన్ అధికారుల ఎదుట చత్తీస్‌ఘఢ్ రాష్ట్ర క్యాడర్‌కు చెందిన 14 మంది మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులు లొంగిపోయారన్నారు. లొంగిపోయిన వారిలో మిలీషియా కమాండర్లు, ఆదివాసీ కిసాన్ మాజ్దూర్ సంఘ్(డీఐకేఎంఎస్), చైతన్య నాట్య మండలి, రెవల్యూషనరీ పీపుల్స్ కమిటీ సభ్యులు ఉన్నారని తెలిపారు. వీరు ఛత్తీస్ ఘఢ్ రాష్ట్రంలోని బీజాపూర్, సుక్మా జిల్లాలోని ఎర్రవల్లి, కిష్టారం, పూజారికాంకేర్ ప్రాంతాలకు చెందిన వారిగా గుర్తించామని తెలిపారు. లొంగిపోయిన వారు చత్తీస్ ఘఢ్ రాష్ట్రం అయినప్పటికీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు చేపడుతున్న ఆర్థిక చేయూత, పునరావాస కల్పనపై నమ్మకంతో లొంగుబాట పడుతున్నారని స్పష్టం చేసారు. మావోయిస్టు పార్టీ కేంద్ర, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు కూడా తమతమ సిద్ధాంతాన్ని వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని కోరారు. 14మంది మావోయిస్టులు ఒకేసారి లొంగిపోయేందుకు జిల్లా పోలీసులు, సీఆర్పీఎఫ్ 81, 141 బెటాలియన్ పోలీసులు కృషి చేశారని తెలిపారు. లొంగిపోయిన వారిలో ఆర్పీసీ మిలీషియా కమాండర్ మడివి భీమ, ఇద్దరు ఆర్పీసీ సీఎన్ఎం అధ్యక్షులు సోడి ఉంగ, మడివి అడుమ, ఆర్పీసీ డిఏకేఎం సభ్యుడు కుంజాం కోసా, సీఎన్ఎం కమాండర్ కోవాసి నందా అలియాస్ శ్రీను, ఆర్పీ సీఎన్ఎం సభ్యుడు మడివి భీమ, సీఎన్ఎం సభ్యుడు మడివి మాసా, టైలరింగ్ టీం కమాండర్ కుంజం లక్మా, ఆర్పీసీ సీఎన్ఎం సభ్యురాలు వెట్టి లక్కే, ఆర్పీసీ మిలీషియా క్యాడర్ మడివి చుక్కయ్య, ఆర్పీసీ సీఎన్ఎం సభ్యుడు వెట్టి కోసా, ఆర్పీసీ సీఎన్ఎం సభ్యుడు మడివి భీమ, ఆర్పీసీ మిలీషియా సభ్యురాలు సోడి రాధిక, ఆర్పీసీ సీఎన్ఎం సభ్యురాలు కుహ్రామి కాజల్ అలియాస్ పాలె లొంగిపోయిన వారిలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 44 మావోయిస్టులు లొంగిపోయారని అన్నారు. ఓఎస్డీ పరితోష్ పంకజ్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, చర్ల సీఐ ఎ.రాజువర్మ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# దర్బార్లో వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించాలి

భద్రాచలం ఐటిడిఏ ,సూర్య (మేజర్ న్యూస్ )–మారుమూల గిరిజన గ్రామాల నుండి వివిధ సమస్యల ల పరిష్కారానికి గిరిజన దర్బార్ లో అర్జీలు సమర్పించడానికి వచ్చే గిరిజనుల యొక్క దరఖాస్తులను పరిశీలించి వారి యొక్క సమస్యల పరిష్కరించేలా సంబంధిత యూనిట్ అధికారులు చొరవ చూపాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన గిరిజన దర్బార్లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ ప్రతి దరఖాస్తుదారుని యొక్క సమస్యలు పరిష్కరించే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎక్కువ శాతం దరఖాస్తులు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకార్ ద్వారా అందించే సబ్సిడీ రుణాల కొరకు, కొత్తగా ఏర్పాటు చేసే మత్స్యకార సొసైటీల అనుమతి కొరకు అర్జీలు పెట్టుకున్నారు .అదే విధంగా వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటారు కొరకు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉపాధి పొందుటకు శిక్షణలు ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, తమ పంట భూములలో సోలార్ విద్యుత్ కనెక్షన్ ఇప్పించుట కొరకు కళ్యాణ లక్ష్మి, రైతు బంధు, ఒంటరి మహిళ లకు ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్ లు, పెట్టుకోవడానికి బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించుట కొరకు, గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు.గిరిజన దర్బార్ లో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల సమస్యలు పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఏవో సున్నం రాంబాబు, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్,ఏపీఓ పవర్ వేణు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, కొండరెడ్ల విభాగం అధికారి మనిధర్, ఎఫ్ డి సి ఉదయ్ కుమార్, మిషన్ మామ్ భగీరథ ఏఈఈ నారాయణ రావు, డిఎస్ఓ ప్రభాకర్ రావు, జేడీఎం హరికృష్ణ, వివిధ విభాగాలకు చెందిన నరేందర్, భద్రమ్మ, హెచ్ ఈ ఓ లింగానాయక్, భార్గవి,ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల తదితరులు పాల్గొన్నారు..

## ప్రజా అర్జీలను వెంటనే పరిష్కరించాలి

**ఖమ్మం, సూర్య బ్యూరో మార్చి -03:**

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ముందుగా కలెక్టరేట్ లోని ప్రజావాణి దరఖాస్తుల నమోదు కంప్యూటర్ సెక్షన్ కు వెళ్లి అర్జీల నమోదును పరిశీలించారు. దరఖాస్తులను స్పష్టంగా కనపడే విధంగా స్కానింగ్ చేయాలని సూచించారు. అనంతరం చేయూత పెన్షన్ సహాయక కేంద్రం తనిఖీ చేసి తగు సూచనలు చేశారు. ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తమ శాఖకు వచ్చిన అర్జీలను మరొకమారు పరిశీలన చేసి, పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. సత్తుపల్లి మండలం చెరుకుపల్లి గ్రామ నివాసి తాటి రాములు సర్వే నెంబర్ 113 లో గిరిజనుడైన తన భూమిని గిరిజనేతరులు ఆక్రమించారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సత్తుపల్లి తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం కార్పొరేషన్ ప్రకాశ్ నగర్ కు చెందిన సి.హెచ్. విజయ్ కుమార్ తన వ్యాపార నిమిత్తం బ్యాంకు నుండి లోన్ మంజూరు చేయించి దివ్యాంగుల కోటాలో మూడు చక్రాల ఎలక్ట్రిక్ బండి ఇప్పించగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ మెప్మా అధికారికి రాస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం నగరానికి చెందిన బత్తుల వినయ్ కుమార్ తాను వంద శాతం దివ్యాంగుడినని, దివ్యాంగుల కోటలో తనకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కల్లూరు మండలం నివాసిని ఎన్. సుజాత ప్రభుత్వ పాఠశాలల్లో ఏడవ తరగతి వరకు చదువుకున్నానని, కల్లూరు లోని నాగార్జున సాగర్ ప్రాజెక్టులో ఉన్న ఇరిగేషన్ కార్యాలయంలో స్వీపర్ పోస్ట్ ఖాళీగా ఉందని దివ్యాంగుల కోటాలో తనకు ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డీఈ ఎన్.ఎస్.పి. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రజావాణిలో డిఆర్వో పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ సందర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



తెలంగాణ రాష్ట్రంలో జలాశయ, రైల్వే, విమానాశ్రయ అతను ఏర్పాట్లు తగిన నిధులను కేటాయించడంలో మొండి చేయి చూపిస్తుందని, రాష్ట్ర అభివృద్ధి ప్రయోజనాలను కాపాడడానికి రాజకీయ పార్టీ అతీతంగా రాజ్యసభ లోక్సభ సభ్యులు ఒకే వేదికపై కలిసి రావాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ప్రాంతంలో గత కొన్ని నీళ్లు గా రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు అందకపోవడంతో రైతన్న ఇబ్బంది పడుతుందని, మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకం ద్వారా బూర్గంపాడు, అశ్వాపురం, మణుగూరు మండలాలలో, తుమ్మలచెరువు, ఎర్ర బొక్కల చెరువు, తీగల చెరువు, నన్ను నీటి నిల్వచేసి కాలువల ద్వారా ఆయా గ్రామాలకు పంటల పొలాలకు సమృద్ధిగా నీరు సమృద్ధిగా అందుతుందని ఆయన అన్నారు. మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు 30 వేల ఎకరాలకు నీరు అందుతుందని, నీటి కాలువలకు కావలసినటువంటి భూసేకరణలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రైతులు సహకరించాలని, భూమి కోల్పోయిన ప్రతి రైతుకు భూ సేకరణ చిట్టప్రకారం నష్టపరిహారం అందిస్తామని భూసేకరణ విషయంలో సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర ద్వారా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని ఆయన తెలియజేశారు. అనంతరం పంప్ హౌస్ ప్రాంతంలో బాహుబలి మోటర్ విడుదల ప్రాంతాన్ని సందర్శించారు దీని ద్వారా నీరు ఈరోజు సాయంత్రానికి వైరా రిజర్వాయర్ కి చేరుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, అశ్వాపురం ,బూర్గంపాడు ,మణుగూరు, మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎస్ ఆర్ ఎల్ పి ,ఎస్ సి, ఈడీలు పాల్గొన్నారు.

## టేకులపల్లి మండలంలో గంజాయి పట్టివేత.

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–ఇల్లందు ,కొత్తగూడెం ప్రధాన జాతీయ రహదారిలోని టేకులపల్లి మండలంలో గంజాయి సోమవారము పట్టుకున్న సంఘటన. టేకులపల్లి ఎస్ ఐ పోగుల సురేష్ కథనం ప్రకారం. మండలంలోని వెంకటీయ తండవద్ద వాహనాలు తనిఖీ చేయుచుండగా,సాయంత్రం 06:30 గం ల సమయంలో సీలేరు నుండి హైదరాబాద్ కి పల్సర్ ను అనుమానంతో తనిఖీ చేయగా, వాహనం లో 800 గ్రాముల గంజాయి ని తరలిస్తున్న హైదరాబాద్ కి చెందిన ఇద్దరు యువకులను వాహన తనిఖీ లో పట్టుకొని గంజాయి, వాహనాన్ని సీజ్ చేసి, టేకులపల్లి పోలీస్ స్టేషన్ కి తరలించి, కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. పట్టుబడిన యువకులకు గంజాయి తాగే అలవాటు ఉన్నట్లు తెలిపారు. అధిక ధరలకు అమ్ముదామని తరలిస్తుండగా ,వెంకటీయ తండా స్టేజి వద్ద వాహన తనిఖీ చేస్తున్న ,పోలీస్ సిబ్బందిని చూసి పరార్ అయ్యేందుకు ప్రయత్నించిగా, అనుమానం తో ఆపి ప్రశ్నించగా విషయం వెలుగులోకి వచ్చిందని తెలిపారు.

# ఆన్ లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు

**- విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ**
**-భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపెల్లి జిల్లాలో పైలట్ ప్రాజెక్టు అమలు**
**-మధ్యాహ్న భోజనం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన విద్యాశాఖ కార్యదర్శి**
**-మధ్యాహ్న భోజన పథకం బిల్లుల ఆన్లైన్ చెల్లింపులకు యాప్ రూపొందించాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-** ఆన లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ , విద్యాశాఖ సంచాలకుల నరసింహారెడ్డి తో కలిసి మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపు పై జిల్లా కలెక్టర్లు విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐడిఓసి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ మాట్లాడుతూ ట్రెజరీ ద్వారా మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు ప్రక్రియ ఆలస్యం అవుతుందని, నేరుగా ఆన్ లైన్ నుంచే మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించేందుకు గల అవకాశాలను విద్యాశాఖ పరిశీలిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ముందస్తుగా భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఆన్ లైన్ బిల్లులో చెల్లింపు ప్రారంభిస్తున్నామని ఆమె తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలలో ముందుగా ఒక మండలాన్ని ఎంపిక చేసుకుని, నెలరోజుల పాటు ఆ మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో



ఒకేసారి జనరేట్ అయ్యే విధంగా లేవని, నెలవారి సంగ్రహక రిపోర్టు ఆధారంగా బిల్లులు వాటికవే జనరేట్ అయ్యే విధంగా ప్రత్యేక ప్యాకేజీ మధ్యాహ్న భోజన పథకం యాప్ ను మెరుగుపరచాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం యాప్ ద్వారా రోజు వారి కచ్చితంగా హాజరు పాఠశాల స్థాయిలో ఆన్లైన్ లో ఇవ్వవలసి ఉన్నందున దానికి ఆయా పాఠశాలల ఏఎంలు యాప్ లో విద్యార్థులకు ఖచ్చితమైన హాజరు వివరాలను నమోదు చేయాలని దానిని నెలవారి రిపోర్ట్ ను ఎంఈఓ ఆన్లైన్ లో ధ్రువీకరించడం ద్వారా మధ్యాహ్నం భోజన పథకం



మధ్యాహ్న భోజన బిల్లులను ఆన్ లైన్ ద్వారా త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు .ఫైలెట్ ప్రాజెక్టు నుంచి వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ చెల్లింపులు జరపడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో భాగంగా వివిధ రకాల రిపోర్టులు ఉంటాయని, అవి ప్రస్తుత యాప్ లో బిల్లులు ఆన్లైన్లోనే జనరేట్ అయ్యేలా యాప్ ను రూపొందించాలని కలెక్టర్ సూచించారు. దానికి గాను విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా సంతృప్తి వ్యక్తం పరిచి యాప్ రూపొందించే దిశలో కృషి చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, కొత్తగూడెం ఎంఈఓ డాక్టర్ ప్రభు దయాల్, ఎఫ్ఓ శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు భరోసా... ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల

**- అడ్మిషన్ పోస్టర్ ఆవిష్కరణ లో ఎమ్మెల్యే కోరం కనకయ్య భరోసా**





ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2025-26విద్యాసంవత్సర అడ్మిషన్స్ ప్రక్రియలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, నాయుడు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. వై చిన్నప్పయ్య, అధ్యాపక బృందం,కళాశాల సి పి డి సి ప్రధాన కార్యదర్శి పులిగల్ల మాధవరావు కళాశాల అడ్మిషన్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డిగ్రీస్థాయిలో విద్యాభివృద్ధి కోసం కృషి పట్టుదల చేస్తుందని, ఏజెన్సీ ప్రాంతంలో ఇల్లందు నియోజకవర్గం లో గల ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందు అని,మూడు శతాబ్దాల పైగా చరిత్ర గల డిగ్రీ కళాశాల పూర్వ వైభవం కోసం, పురోభివృద్ధి కై తను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ,తన వంతు సహకారం ఉంటుందని, ఇంటర్మీడియట్ బోర్డు సర్వార్థయిన విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరి మీ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. అంతేగాక భవిష్యత్తుకు భరోసా ప్రభుత్వ డిగ్రీ కళాశాల చక్కని వేదికని, ఈ కళాశాల నందు సమర్ధవంతుడైన ప్రిన్సిపల్ ,నెట్ ,సెట్, పీహెచ్డీ వంటి అత్యున్నత అర్హతలు, అంకితభా కూడావం ,అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంకలిగిన కళాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలనికోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక నేతలు,విద్యావంతులు తమ చుట్టూ ప్రాంతాలలో ఉన్నటువంటి విద్యార్థులను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్స్ అయ్యేవిధంగా ప్రోత్సహించాలని కోరుకుంటూ, కళాశాల అభివృద్ధి విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తున్న ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్యను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. కళాశాల అభివృద్ధి కోసం సహకరిస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య కు ప్రిన్సిపల్ అధ్యాపక బృందం ప్రత్యేక అధికారిగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ప్రభాకర్ రావు, డాక్టర్ బి శ్రీదేవి, పి కృష్ణవేణి, 5డాక్టర్ బి నాగేశ్వరావు ,పి వెంకటేశ్వర్లు ,డాక్టర్ రాకేష్ శ్రీరామ, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, జి శేఖర్ , టి రాజు, బి సరిత, టి సురేందర్, ఎస్ ఈశ్వర్ డాక్టర్ ఎం రాజు, విద్యార్థులు పాల్గొన్నారు..

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-**
ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాస్థాయిలో పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిపై అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదన కలెక్టర్ విద్యాచందన, పంచాయతీ, నీటిపారుదల, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ శాఖ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని అన్నారు. పంచాయతీ రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. 50 దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని వివిధ గ్రామాల్లో తక్కువ సంఖ్యలో పెండింగ్ లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మూడు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. అశ్వరావుపేట మున్సిపాలిటీగా రూపాంతరం చెందినందున మున్సిపాలిటీలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి కావలసిన లాగిన్ లను త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట అదనపు లాగిన్ల ద్వారా అధికారులు సమన్వయంతో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన వారం రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)- సోమవారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా సోమవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపరిడెంట్ ధారా ప్రసాద్, తాసిల్దార్ పుల్లయ్య, ఎన్నికల మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.




## ఇంటర్ పరిక్ష కేంద్రల వద్ద 144 సెక్షన్ సీఐ ఇంద్రసేనారెడ్డి

**- పరీక్షలు ముగిసేంతవరకు జిరాక్స్ సెంటర్లు మూసివేయాలి**

చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు జూలూరుపాడు సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. సోమవారం చంద్రుగొండ పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్ స్పెక్టర్ శివరామకృష్ణ తో కలిసి విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇంటర్ పరిక్షలను దృష్టిలో పెట్టుకొని జిల్లా ఉన్నతాధికారులు, విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు పరిక్ష కేంద్రల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరిగిందన్నారు. బయట వ్యక్తులు ఎవరు పరీక్షా కేంద్రాల వైపు రావటం నిషేధించడం జరిగిందన్నారు. అలాగే పరిక్షల సమయం ముగిసే అంతవరకు జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయం ముగిసినా తర్వాత జిరాక్స్ సెంటర్లు ఓపెన్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ ఆంక్షలు ఇంటర్ పరీక్షలు ముగిసేంతవరకు ఉంటాయని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు పోలీసు వారి ఆదేశాలను పాటించాలని సూచించారు.



# భూవివాదంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ

## ఐదుగురికి తీవ్ర గాయాలు.. ఒకరి పరిస్థితి విషమం..





దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )- మండల పరిధిలోని చిన్న గొల్లగూడెం గ్రామ సమీపంలో ఉన్న ఓ భూ వివాదంలో ఆ భూమికి సంబంధించిన ఇరువర్గాల మధ్య మాట మాట పెరిగి కత్తులతో పరస్పరం ఒకరిపై ఒకరు దాడి చేసుకుని తీవ్ర ఘర్షణ జరిగి ఇరు వర్గాలకు సంబంధించిన ఐదుగురికి తీవ్ర గాయాలయి ఒకరి పరిస్థితి విషమంగా మారిన సంఘటన దమ్మపేట మండలం చిన్న గొల్లగూడెం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది ఈ సంఘటనకు సంబంధించి స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిన్న గొల్లగూడెం గ్రామానికి చెందిన రెండు కుటుంబాల వారసులకు తండ్రి ఆస్తి ఏడెకరాలు ఉండగా ఆస్తికి సంబంధించిన వివాదం గత కొన్నాళ్లుగా జరుగుతుంది ఈ భూమికి సంబంధించిన పంచాయతీని ఇరువర్గాలు వారు చేసే క్రమంలో మాట మాట పెరిగి తీవ్ర దాడి చేసుకునే స్థాయికి వివాదం వెళ్లి కత్తులతో దాడి కి దిగిన క్రమంలో ఐదుగురకు తీవ్ర గాయాలు అవ్వడంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం సత్తుపల్లి నుండి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు స్థానిక పోలీసులు తెలిపారు ఈ దిశలోనే సంఘటనపై విచారణ జరిపి కేసును నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

## డిసిసి అధ్యక్షులున పొదెం వీరయ్యు ను కలిసిన గద్దల రమేష్



పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ )- పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్ సోమవారం భద్రాద్రి డిసిసి అధ్యక్షులు పోదాం వీరయ్య ని భద్రాచలంలోని అయిన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ ఈ వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలలో పాల్వంచ జడ్పిటిసి టికెట్ నాకే కేటాయించాలని వినతి పత్రం ఇవ్వటం జరిగిందని , కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారం లేకపోయినా పార్టీ కోసం కష్టపడ్డారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలను మండలంలోని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి వివరించడం జరిగిందని తెలిపారు. అలాగే పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని మండల ఇన్చార్జిగా తీసుకొని పాల్వంచ మండలంలోని అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయించడం జరిగిందని పోదేం వీరయ్య కి తెలిపారు . వచ్చే స్థానిక సంస్థల్లో జరగబోయే జెడ్పిటిసి అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని గద్దల రమేష్ కోరారు

## హత్య కేసును చేదించిన మణుగూరు పోలీసులు

**- నిందితుడి అరెస్ట్ వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి.**

మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)- దుర్గా ఇన్ఫ్రా కంపెనీ కార్మికుడు ముని ప్రసాద్ విశ్వకర్మ (32 ) హత్య కేసు ని పోలీసులు ఎట్టకేలకు ఛేదించారు. దుర్గా ఓసి కంపెనీలో మెకానిక్ హెల్పర్ గా పనిచేస్తున్న ముని ప్రసాద్ విశ్వకర్మ ఫిబ్రవరి 27 రాత్రి కంపెనీ క్యాంపు సమీపంలో హత్యకు గురయ్యారు. కంపెనీ మేనేజర్ ముత్తు కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మణుగూరు ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సతీష్ కుమార్ తన బృందాలతో దర్యాప్తును ముమ్మరం చేశారు. దర్యాప్తులో భాగంగా క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ లతో శరవేగంగా అనుమానితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఎస్సై మేడ ప్రసాద్, ఎస్సై రంజి త్, ట్రైని ఎస్సై మనిషా తో కలిసి మూడు బృందాలుగా ఏర్పడిన పోలీస్ లు అనుమానిత ప్రదేశాలను పరిశీలించి నిందితుని గుర్తించి అరెస్ట్ చేశారు. సోమవారం మణుగూరు డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వంగా రవీందర్ రెడ్డి ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.



## ఇంటర్ పరీక్షలకు కేజీబీవీ కళాశాలలో సర్వం సిద్ధం

**- విద్యార్థులు సమయానికి కళాశాలకు చేరుకోవాలి**

**- ఎగ్జామ్ నిర్వహణ సూపర్డెంట్ వి కవితా**





**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)** -చంద్రుగొండ కస్తూర్బా గాంధీ జూనియర్ కళాశాలలో నిర్వహించనున్న ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు పరీక్షల నిర్వహణ సూపర్డెంట్ వి కవిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె సోమవారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు.. ఈనెల 5వ తేదీ నుంచి 22వ తేదీ వరకు చంద్రుగొండ కేజీబీవీ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 268 మంది విద్యార్థులు, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 214 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు. ఈ పరీక్షా కేంద్రంలో చంద్రుగొండ కేజీబీవీ పాఠశాల విద్యార్థులు 82 మంది ఎస్ కే యం జూనియర్ కాలేజీ విద్యార్థులు, అలాగే అన్నపురెడ్డిపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ కళాశాల విద్యార్థులు 88, సోషల్ వెల్ఫేర్ 108, బీసీ వెల్ఫేర్ 85, ట్రైబల్ వెల్ఫేర్ 90, మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున విద్యార్థులందరూ ఉదయం 8:30 గంటల లోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు.

## డీఎం అండ్ హెచ్ఓ ఆకస్మిక తనిఖీ



**జూలూరుపాడు, మన భద్రాద్రి న్యూస్, మార్చి 03**

మండల పరిధిలోని పీహెచ్సీని సోమవారం డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ భాస్కర్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో భాగంగా ఆసుపత్రిలోని సిబ్బంది అందరూ కూడా సమయపాలన పాటించాలని, పీహెచ్సీ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల నుండి గర్భిణీ స్త్రీలను గవర్నమెంట్ హాస్పిటల్ లో చూపించుకునే విధంగా అవగాహన కల్పించాలని, హాస్పిటల్ లో డెలివరీలను గణనీయంగా పెంచాలని ఆదేశించారు. ఫార్మసీ మరియు ల్యాబ్ రికార్డ్స్ ను పరిశీలించారు. వేసవి కాలం రావడంతో అధిక ఎండలకు వడదెబ్బ, డిహైడ్రేషన్ బారిన పడకుండా వాళ్లకు ఓఆర్ఎస్ సప్లై చేయాలని, అదేవిధంగా ఎన్సీడీ స్క్రీనింగ్ ఇంకా ఇంప్రూవ్ చేయాలని ఆయన సూచించారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన జైపీఆర్ ఫౌండేషన్



**జూలూరుపాడు, మన భద్రాద్రి న్యూస్, మార్చి 03**

మండలంలోని సాయిరాం తండా గ్రామంలో బుధవారం అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమై సర్వసం కోల్పోయి నిరాశ్రులైయిన గూగులోత్ వీరు కుటుంబాన్ని సోమవారం జెపిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇడుపుల రాజు పరామర్శించారు. అగ్ని ప్రమాద ఘటన బాధాకరమని, వీరు కుటుంబాన్ని ఓదార్చారు. అగ్నిప్రమాదంలో కట్టుబట్టలతో బయటపడిన వీరు కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు, బట్టలను అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లంగి సంతోష్, ఇమ్రాన్, చందు, బి శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోరం

**టేకులపల్లి, మన భద్రాద్రి న్యూస్, మార్చి 03 :**

టేకులపల్లి సోమవారం బావోజీ తండాకి చెందిన అజ్మీరా లఖన్ నాయక్ - మమత కుమార్తె రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కోరం కనకయ్య. ఈ కార్యక్రమంలో కోయగూడెం మాజీ సర్పంచ్ ఉమా - సురేందర్, మండల అధ్యక్షులు దేవా నాయక్, సుభాష్ చంద్ర బోస్, నర్సింగ్ సుధీప్, తదితరులు పాల్గొన్నారు.



## వందనం మాస్టార్ ని పరామర్శించిన మేకతొట్టి కాంతయ్య



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

వియ్యం బంజర్ జిల్లా పరిషత్ పాఠశాలలో హిందీ పండిట్ గా పని చేస్తున్న తడికమళ్ళ వందనం మాస్టర్ తల్లి సావిత్రమ్మ స్వగ్రామం పాత కారాయి గూడెంలో గత నెల 25 వ తేదీన అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా సావిత్రమ్మ మరణ వార్త తెలిసి మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి మేకతొట్టి కాంతయ్య ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ వైల్డ్ లైఫ్ డే పట్ల బాలికలకు అవగాహన



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

వరల్డ్ వైల్డ్ లైఫ్ డే సందర్భంగా పెనుబల్లి మండలం ఉప్పల చిలక గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో అటవీ, వన్యప్రాణుల పై అవగా హనా సదస్సుని అటవీ శాఖ అధికారులు నిర్వహించారు. ప్రతి సంవత్సరం మార్చి 3వ తేదీన ప్రపంచ వన్నె ప్రాణి దినోత్సవం జరుపుకుంటారని తెలియజేశారు. వన్యప్రాణుల సంరక్షణ వాటి ఆవాసాల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అటవీశాఖ సిబ్బంది అవగాహన కల్పించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థినులకు పరీక్ష ప్యాడులను, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ తల్లాడ జి. ఉమా, డిఆర్ఓ సురేష్ కుమార్, ఎఫ్ఎస్ఓ కాలు, ఎఫ్ బి వో లు లావణ్య, అరుణ, నాగరాజు, సమత, మాస్తాన్, ప్రసాద లింగం, బేస్ క్యాంపు సిబ్బంది కృష్ణా,నవీన్, టి ఏ అనిల్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లిం సోదర, సోదరీమణులందరికీ రంజాన్ మాస ప్రారంభ శుభాకాంక్షలు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

శనివారం రాత్రి నెలవంక కనిపించడంతో..పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమై..ఆదివారం తెల్లవారున తొలి రోజా (ఉపవాసం) చేపట్టిన సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు. ఇది..శాంతి సామరస్యం, మానవతా విలువలు పరిఢవిల్లే మాసం.ఇది..కఠోర ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలు, దానధర్మాలతో దైవాన్ని ఆరాధించే సమయం. పవిత్ర ఖురాన్ సూక్తులను ఆచరించి ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి కోరుకున్నారు/

# పన్ను వసూళ్లను పరిశీలించిన కమిషనర్







**సూర్య ప్రతినిధి, ఖమ్మం**

ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో రెవెన్యూ కలెక్షన్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య సోమవారం సందర్శించారు అక్కడ బిల్ కలెక్టర్లతో మాట్లాడుతూ ఇప్పటిదాకా ఎంత కలెక్ట్ చేశారు ఇంకా ఎంత కలెక్ట్ చేయాల్సి ఉంది అనేది పరిశీలించారు గత సంవత్సరం కట్టకుండా ఉన్న బకాయిలు ఏమన్నా ఉన్నాయా గత సంవత్సరం కట్టని వారు ఎంతమంది ఉన్నారు అనేది పరిశీలించి గత సంవత్సరం కట్టని వారికి రెడ్నోటిస్ ఇచ్చారా ఇప్పటిదాకా ఎంతమందికి రెడ్ నోటీస్ ఇచ్చారు అనేది అడిగి తెలుసుకున్నారు. రెడ్ నోటీస్ ఇచ్చిన తర్వాత కూడా కట్టని భవనాలను సీజ్ చేయాలని ఇప్పటిదాకా ఎన్ని సీజ్ చేశారు అనేది సంబంధిత ఆర్ ఐ లను బిల్ కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. చిన్న పెద్ద ప్రతి ఇంటికి ప్రతి షాప్ వారికి వారు పన్ను ఎంత కట్టాలి అనేది తెలియజేయాలని ఈ నెలాఖరులోగా బిల్ కలెక్టర్ లందరూ వారికి ఇచ్చినటువంటి డివిజన్లో 100% ఇంటి పన్ను పంపు పన్ను వసూలు అయ్యేలా ప్రణాళిక ప్రకారం పని చేయాలని అన్నారు.నగర పాలక సంస్థ, ప్లాట్ల యజమానులకు తెలియజేయునది ఏమనగా, ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోండి 25% రాయితీ పొందండి.చివరి తేది: మార్చి 31, 2025లి 2020 సంవత్సరములో వెయ్యి రూపాయలు చెల్లించి ఎల్.ఆర్.ఎస్. కొరకు రిజిష్టర్ చేసుకున్న ప్లాట్లు యజమానులకు అనుమతిలేని లే అవుట్లలోని ఖాళీ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకొనుటకు తెలంగాణ ప్రభుత్వం 2025 సం. మార్చి 31 వరకులి ఈ సదవకాశాన్ని కల్పించింది. అనుమతి లేని లే ఆవుట్లలో 10% ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయి, మిగతా కానీ, వాటిని కూడా సబ్ రిజిష్టర్ వారి కార్యాలయము నందు రిజిస్ట్రేషన్ తో పాటు ఎల్.ఆర్.ఎస్. రుసుము కూడా చేల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మార్చి 31వ తేది లోపల ఎల్.ఆర్.ఎస్. ఫీజు చెల్లించే వారికి 25% రాయితీ కూడా ప్రకటించింది,ఈ అవకాశం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోగలరని తెలియజేయనైనది.

సోమవారం ప్రజావాణి సందర్భంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ షఫీ ఉల్లా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వచ్చిన వినతులని త్వరగా పరిష్కరించేలా చూడాలని సంబంధిత అధికారులు ఆదేశించడం జరిగినది ప్రజావాణి కోసం వచ్చే అభ్యర్థులు అందరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే పరిష్కార మయ్యేలా చూడాలని అన్నారు.ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని ఇల్లందు రోడ్డు ,వైరా రోడ్, ఓల్డ్ మున్సిపల్ ఆఫీస్ రోడ్డు, రోడ్డు వెంబడి, డివైడర్ల మీద పెట్టినటువంటి హోర్డింగ్స్, బోర్డులు, ఫ్లెక్సీలను, మున్సిపల్ అధికారులు డిఆర్ఎఫ్ సిబ్బందితో కలిసి తొలగించడం జరిగినది.

# ఆయకట్టు చివర భూములకు నిరంతరం నీరందించండి

**-వారబంధీ కాకుండా...కనీసం మూడు రోజులకొకసారైనా ఇవ్వండి**

**-కాలువ నీటి సరఫరాను పరిశీలించిన అధికారుల బృందం**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





ఆయకట్టు చివర భూములకు నిరంతరం సాగు నీటిని సరఫరా చేయాలని రైతాంగం అధికారులను కోరారు. మండలం లోని సుర్దేపల్లి, చెన్నారం గ్రామాలలో పాలేరు పాత కాలువ ను మండల స్థాయి అధికారుల బృందం నీటి సరఫరా ను పరిశీలించారు.ఆయకట్టు భూములను సందర్శించారు.అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు.... సాగు నీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఆయకట్టు పంటలు ఎండిపోతున్నాయని....వారబంధీ కాకుండా కనీసం మూడు రోజులకొకసారి నీటిని అందించాలని కోరారు.వరి మొత్తం బిర్రుపొట్ట మీద ఉందని...నీటి తడులు అందకపోతే పంటలు చేతికి రావటం కష్టమని వాపోయారు.పాలేరు పాత కాలువ కు 200 క్యూసెకుల నీటిని విడుదల చేసినందున్న రైతులు వాటిని పొదుపు గా వాడుకోవాలని సూచించారు. నీటిని వృధా చేయకుండా చూసుకోవాలని అన్నారు. నీటి సరఫరా విషయంలో రైతులు ఆందోళన చందనవసరం లేదని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జై మాణిక్యరావు,ఎంపీడీవో ఎం ఎర్రయ్య,ఏడిఏ.బి సరిత,ఏవో.ఎం.రాధా, ఇరిగేషన్ ఏఈ లు నరేష్, మదీనా ఏ ఈ వోలు అవినాష్,దుర్గ భవాని, అరవింద్,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూదన్ రావు, రైతులు రైతు ప్రతినిధులు గరిడేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గుట్టలో మట్టి తవ్వితే కఠిన చర్యలు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



అనుమతులు లేకుండా ప్రభుత్వం కు చెందిన గుట్టల నుంచి మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నేలకొండపల్లి తహశీల్దార్ జె.మానిక్ రావు హెచ్చరించారు. కట్టుకాచారం గుట్టల నుంచి మట్టి తరలింపు పై వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో సోమవారం గుట్టను సందర్శించారు.కాగా ఆ సమయంలో అక్కడ ఎలాంటి ఆ తవ్వకాలు లేకపోవటంతో స్థానికుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం కు చెందిన గుట్టల నుంచి మట్టి తీస్తే సహించేది లేదని హెచ్చరించారు. చివరకు రైతులకు అవసరాల కోసమైనా సరే... మైనింగ్, రెవిన్యూ అధికారుల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని సూచించారు.నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.గుట్టల వద్ద మట్టి తరలించంకుండా ప్రత్యేక నిఘా ను ఏర్పాటు చేస్తామని అన్నారు.గుట్ట సమీపంలో ఎక్కడైనా జేసీబీలు ట్రాక్టర్లు కనిపిస్తే సీట్ చేస్తామని హెచ్చరించారు. మట్టి తరలించే వారిని గుర్తించి డాక్టర్లు జెసిబి వారి కదలికలపై నిఘా ఉంచుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్య మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 04 మార్చి 2025

# అక్రమాల లెక్క తేలుస్తాం..



## -అధికార మదంతో మాపై తప్పుడు కేసులు పెట్టలేదా..?

## -బీఆర్ఎస్ నేత పగడాల పై కాంగ్రెస్ నేతలు రఫేదాభేగం, ముస్తాఫా, మిక్కిలినేని నరేంద్ర ఫైర్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**

కబ్జాల నాగరాజు నీ అక్రమాల లెక్క తేలుస్తాం... నీ భూకబ్జాల గుట్టు విప్పుతాం... కేవలం ఆటో డ్రైవర్ గా జీవనం ప్రారంభించిన నీవు వందల కోట్లలో ఎలా సంపాదించగలిగావు... చెమటోడ్చావా..? రెక్కలు ముక్కలు చేసుకుని సంపాదించావా? ఏం పని చేసి సాధించావు..? నీ కబ్జాలు నీ భూ దందాల వలనే కదా బి.ఆర్.ఎస్ పార్టీ పతనమైంది.. మాపై తప్పుడు కేసులు పెట్టలేదా...? మాపై పిడి యాక్ట్ పెట్టి... రౌడీషీట్లు పెట్టించి... మమ్మల్ని జైల్లోకి పంపలేదా...? అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముస్తఫా మిక్కిలి నరేంద్ర బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు పై ధ్వజమెత్తారు. సోమవారం సాయంత్రం ఖమ్మం కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు టిఆర్ఎస్ నేత పగడాల పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ముఖ్యంగా బీఆర్ఎస్ అధికారంలో ఉన్న 10 సంవత్సరాలలో కబ్జాలకు కేరఫ్ గా నాగరాజు జీవనాన్ని కొనసాగించారు అన్న విషయం నగర ప్రజలకు తెలుసు అని అన్నారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఓ వ్యక్తి నుండి అన్యాయంగా రూ. 60 లక్షలు విలువ చేసే భూమిని కాజేసి నేటికీ వారిని న్యాయస్థానాల వరకు తిరిగేలా చేసావు. అధికారంలో ఉన్నప్పుడు రాజయోగాలు అనుభవించి అన్యాయంగా మాపై డివిజన్లో తిరిగినా తప్పుడు కేసులు పెట్టించి నిర్బంధాల గురి చేసి పైశాచిక ఆనందం పొందావని విమర్శించారు. తనపై 26 తప్పుడు కేసులు, తన సతీమణి పై 7 తప్పుడు కేసులు పెట్టించావని గుర్తు చేశారు. ఇకనైనా చౌకబారు విమర్శలు మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతాం నీ అక్రమాల గుట్టు విప్పి ప్రజల ముందు ఉంచుతామని విమర్శించారు.నేను కబ్జా కానీ, భూ దందా కానీ, ఒక్కరి వద్ద పంచాయతీ చేసి ఒక్క రూపాయి తీసుకున్నా అని నిరూపిస్తే రాజీనామా చేయడానికి సిద్ధం అని కాంగ్రెస్ నేత ముస్తఫా సవాల్ విసిరారు.ఉద్యోగం కోసం డబ్బులు తీసుకున్న అంటున్నాడు, ఖాళీగా తిరుగుతుంటే తనకు ఉద్యోగం ఇప్పించే ప్రయత్నం చేశా, కుదరక తన డబ్బులు తనకు ఇచ్చేశా అని సమాధానం ఇచ్చారు. ప్రజలు నిన్ను ఎందుకు ఓడిపించారు, నన్ను ఎందుకు గెలిపించారో గుర్తుంచుకో అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొప్పెర ఉపేందర్ 57 డివిజన్ చెందిన నాగరాజు బాధితులు తదితరులు పాల్గొన్నారు.



## శివాలయం హుండీ లెక్కింపు



**కల్లూరు మార్చి03(సూర్య న్యూస్)**

మహాశివరాత్రి జాతర సందర్భంగా వచ్చిన ఆదాయ వివరాలను దేవాలయ ఖమ్మం డివిజన్ పరిశీలకులు పి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దేవాలయ కమిటీ చైర్మన్ మాడిశెట్టి వెంకటేశ్వర్లు సమక్షంలో దేవాలయ మేనేజర్ ఎస్ వి డి ప్రసాద్, అర్చకులు సురేష్ శర్మ మరియు కమిటీ సభ్యులు పాల్గొని హుండీ లెక్కలను లెక్కించారు. ఈ సందర్భంగా వేలంపాట ఆదాయంగా 2,93,300 రూపాయలు, దర్శనం మరియు అభిషేకానికి 1,30,720 రూపాయలు ,జెయింట్ పై లక్ష రూపాయలు, షాపులపై పై 32,600రూపాయలు, పార్కింగ్ పై 24,500 రూపాయలు,హుండీ ఆదాయం 1,81,470 రూపాయలు. జాతర మొత్తం గాను 7,62,597 రూపాయలు ఆదాయం వచ్చినట్టు తెలిపారు. గత సంవత్సరం కంటే 1,87,969 రూపాయలు ఆదాయం పెరిగినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అబ్బూరి శ్రీను, పెదబోయిన శివకృష్ణ, గ్రామస్తులు పెద్ద బోయిన నరసింహారావు, కృష్ణం శెట్టి ఏడుకొండలు,సాయిన్ని రవి,కృష్ణంశెట్టి నరసింహారావు, పెద్ద బోయిన విజయకుమార్ ,రంగు లక్ష్మణ్,పుల్లయ్య బంజరమహిళ భక్తులు, స్వామివారి సేవకులు తరితరులు పాల్గొన్నారు.

## పరీక్ష ప్యాడ్స్ మెటీరియల్ పంపిణి





**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైరా మండలం గొల్లపూడి జిల్లా పరిషత్ హై స్కూల్ కు 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో సూర్యాపేట రీజనల్ చైర్మన్ గుడి పూరి వెంకటేశ్వరరావు సహకారంతో 15 మంది పిల్లలకు టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ మెటీరియల్ ప్యాడ్స్ ను సోమవారం అందజేశారు ఈ సందర్భంగా అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ టెన్త్ క్లాస్ విద్యార్థిని విద్యార్థులు 10/10 మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పరీక్షల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు గొల్లపూడి ప్రాథమిక పాఠశాలకు గతంలో కూడ వాటర్ కోసం బోర్ ను పర్మనెంట్ ప్రాజెక్టుగా అందించామని అనేక మౌలిక సదుపాయాలు కూడా ఈ పాఠశాలకు సమకూర్చామని తెలిపారు టెన్త్ క్లాస్ పిల్లలకు సకాలంలో పరీక్ష మెటీరియల్స్ అందించినందుకు లయన్స్ క్లబ్ వైరా వారిని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ లయన్స్ జిల్లా కమిటీ సభ్యులు వై బుచ్చి రామారావు సభ్యులు చెరుకూరు శ్రీనివాసరావు నల్లమోతు లక్ష్మీనారాయణ హై స్కూల్ హెడ్ మాస్టర్ కె విజయబాబు ఉపాధ్యాయులు బి శైలజ వి కృష్ణారావు ఏఎం శ్రీదేవి వి సుశీల పి పద్మావతి ఎస్డి గౌస్ పాల్గొన్నారు..



**కలెక్టర్ ను కలిసిన నూతన విద్యుత్ ఎస్ఇలి**

సూర్య ప్రతినిధి ఖమ్మం సోమవారం నూతనంగా ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ, ఎన్పీడీసీఎల్, సూపరింటెండింగ్ ఇంజనీర్ గా బాధ్యతలు స్వీకరించిన ఇనుగుర్తి శ్రీనివాసాచారి, కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు.

## నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేత మట్టా దయానంద్



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పెనుబల్లి మండలం పాత కారాయి గూడెం గ్రామానికి చెందిన కొప్పుల గంగమ్మ ఇటీవల మృతి చెందారు. సోమవారం ఆమె దశ దిన కర్మకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరయ్యారు.

కీర్తిశేషులు కొప్పుల గంగమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, వంకాయలపాటి వెంకటేశ్వరావు, చీకటి రామారావు, కీసరి శ్రీనివాస్ రెడ్డి, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, బుక్క కృష్ణవేణి, వంకాయలపాటి పవన్ కుమార్, మాలోతు సురేష్ నాయక్, రాజ్ కుమార్, ప్రకాష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163బి ఎన్ ఎస్ ఎస్ అమలు

### - పోలీస్ కమిషనర్



ఖమ్మం సూర్య బ్యూరో-ఖమ్మం కమిషనరేట్ పరిధిలో జరిగే ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 05 నుండి మార్చి 25 వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 72 పరీక్షా కేంద్రాలలో నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగనున్న సందర్భంగా మార్చి 05 నుంచి 25 వరకు ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అంక్షాలు అమలులో ఉంటాయని, పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 04 మార్చి 2025

# తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం 03-03-2025న మహిళా దినోత్సవం 2025 వేడుకలు పోస్టర్‌ను శ్రీ ముజామిల్ ఖాన్ ఐఏఎస్ కలెక్టర్ మరియు జిల్లా మ్యాజిస్ట్రేట్ గారు, అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ గారు, కలెక్టరేట్ లో ఆవిష్కరించారు ఈ కార్యక్రమం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి జి ఉష్శ్రీ కార్యదర్శి పి సుధారాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టీజీవో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ గారు కార్యదర్శి మోదుగు వేలాద్రి గారు ట్రెజరర్ కే శేష ప్రసాద్ గారు హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ గారు ఆర్గనైజింగ్ సెక్రటరీ సూరంపల్లి రాంబాబు గారు హాజరయ్యారు.మార్చి 8 వ తారీకు ఉదయం 10:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వివిధ క్రీడల పోటీ కార్యక్రమాలు ఉంటాయని జిల్లాలోని గెజిటెడ్ అధికారులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా గెజిటెడ్ అధికారు లకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు మహిళలు జిల్లాలో వివిధ విభాగాలలో సమర్థవంతంగా వారి బాధ్యతలు నిర్వహిస్తున్నారని వార లదరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వాహకులు, కార్యవర్గ సభ్యులు వై మంజుల సంయుక్త కార్యదర్శి, కె విజయలక్ష్మి ఆర్గనైజింగ్ సెక్రటరీ, బి శారద పబ్లిసిటీ సెక్రటరీ, ఆశాలత డిస్ట్రిక్ట్ పంచాయతీ ఆఫీసర్, కళావతి బాయ్ డిఎం అండ్ హెచ్ ఓ, రాజేశ్వరి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, అరుణ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, పద్మశ్రీ డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్, జి జ్యోతి బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్, ఎన్ మాధవి ఎంప్లాయిమెంట్ ఆఫీసర్, డి పుష్పలత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మిషన్ భగీరథ, ఎన్ విజయలక్ష్మి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్, ఎన్ కనకదుర్గ, బి నాగేంద్ర కుమారి, ప్రమీల, డి సుజాత, లావణ్య, వాణిశ్రీ, వాసవిరాణి, ఉదయశ్రీ, చంద్రకళ, నాగమణి, జ్యోష్న, వీరభద్రమ్మ, విజయ్ కుమారి, సరళ దేవి, నాగమణి, ప్రమీల, రమాదేవి, అనిత, సుమ మాధురి, కృష్ణకుమారి మరియు మహిళా గెజిటెడ్ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దివ్యాంగులకు కలెక్టరేట్‌లో మార్చి 5 నుంచి ఉచితంగా భోజనం...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జిల్లా కలెక్టరేట్ కు వివిధ పనుల నిమిత్తం వచ్చే దివ్యాంగులకు ఉచిత భోజన సదుపాయాన్ని మార్చి 5వ తారీఖు నుంచి కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులు తమ సమస్యల పరిష్కారం , వివిధ పనుల కోసం సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కలెక్టరేట్ కు వస్తున్నారనే అంశం దృష్టిలో ఉంచుకొని పని దినాలలో వారికి కలెక్టరేట్ క్యాంటీన్ నందు మధ్యాహ్నం ఉచిత భోజన వసతి కల్పించాలని నిర్ణయించామని అన్నారు. అన్నం, ఆకు కూర పప్పు, రోటి, పచ్చడి, 2 కూరలు, సాంబార్/రసం, పెరుగుతో మంచి భోజనం దివ్యాంగులకు అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ నందు ఉన్న వివిధ కార్యాలయాలకు కూపన్లు పంపడం జరుగుతుందని, 40 శాతం వైకల్యం గల దివ్యాంగులకు వీటిని జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఒక్కొక్క భోజనానికి 80 రూపాయల చొప్పున క్యాంటీన్ కు చెల్లించడం జరుగుతుందని, ప్రతిరోజు జారీ చేసిన కూపన్, దివ్యాంగుల వివరాలు రిజిస్టర్ లో నమోదు చేసుకుంటామని, నెలకు ఒకసారి క్యాంటీన్ నిర్వాహకులకు బిల్లుల చెల్లింపు చేస్తామని అన్నారు. కలెక్టరేట్ కు వివిధ పనులపై వచ్చే దివ్యాం గులకు చక్రాల కుర్చీ సదుపాయం కల్పించేందుకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం నందు ఇద్దరు సిబ్బందిని కేటాయించాలని కలెక్టర్ సూచించారు. దివ్యాంగులకు ఉచిత భోజన సదుపాయం కల్పిస్తున్నామనే విషయాన్ని తెలియజేస్తూ కలెక్టరేట్ అన్ని విభాగాల ప్రవేశ మార్గాలలో సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 5 నుండి దివ్యాంగులకు ఉచిత భోజన సదుపాయం ప్రారంభ మవుతుందని దివ్యాంగులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రంజాన్ పండుగ విశిష్టత.. ముస్లిం ఎందుకు జరుపుకుంటారో తెలుసా?



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
ఆదివారం ఉదయం నుంచి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైంది. ముస్లింలు చాలా నిష్టలతో ఉపవాసం చేస్తారు. నెల రోజుల పాటు నిర్వహించే ఈ ఉపవాసాలు రంజాన్ ముందు రోజుతో ముగుస్తాయి. ఈ కాలంలో ఇఫ్తార్ విందులు జరుగుతాయి. ఈ ఇఫ్తార్ విందుల్లో ముస్లింలతో పాటు హిందువులు భాగస్వామ్యం అవుతారు.ఇస్లాం మతాన్ని అనుసరించే ముస్లింలు జరుపుకునే ప్రధాన పండుగల్లో రంజాన్ (ఈదుల్ ఫిత్ర్?)కు అత్యంత ప్రాముఖ్యత ఉంది. ఈ పండుగను 'రమదాన్', 'ఈద్ ఉల్ ఫిత్ర' అని కూడా అంటారు. రంజాన్ అనేది ఒక మాసం పేరు. ముస్లింలు ఈ మాసాన్ని ఎంతో పవిత్రమైనదిగా భావిస్తారు. రంజాన్ సందర్భంగా రంజాన్ పండుగ ప్రాముఖ్యత తెలుసుకుందాం.ఇస్లామిక్ మతస్థులు చాంద్రమాన క్యాలెండర్‌ను అనుసరిస్తారు. దీని ప్రకారం రంజాన్ తొమ్మిదో నెల. అది కూడా నెలవంక దర్శనం తర్వాతే ప్రారంభమవుతుంది. ఈ నెలలో ప్రతిరోజూ సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉంటారు. దీన్ని 'రోజా' అని పిలుస్తారు. ఆహారం, పానీయం అన్నింటికీ దూరంగా ఉంటారు. ఇక ఈ ఉపవాస దీక్షను మూడు అస్రాలుగా విభజించారు. తొలి పది రోజుల ఉపవాస కాలాన్ని రహ్మత్ అని, రెండోసారి వచ్చే 10 రోజుల కాలాన్ని బర్కత్ అని, చివరి 10 రోజుల్లో వచ్చే ఉపవాస కాలాన్ని మగ్ఫిరత్ అని అంటారు. ఖర్జూరాలను తిని ఉపవాసాలను విరమించుకుంటారు. మహమ్మద్ ప్రవక్త తన ఉపవాసం విరమించడానికి ఖర్జూరాలనే తినేవారని చెప్పుకుంటారు. ఈ పవిత్ర ఉపవాసాలు ముగింపు రోజే 'రంజాన్? పండుగ'ను జరుపుకుంటారు. అది కూడా నెలవంక దర్శనం తర్వాతే ముగిస్తారు.

**రోజా చేసేవారికి ఈ నియమాలు తప్పనిసరి:**
ఉపవాసం ఉండే వారు ప్రతిరోజూ కచ్చితంగా ఐదుసార్లు ప్రార్థన చేయాలి. రోజులో ఒక్కరికైనా 'జకాత్' అంటే దానం చేయాలి. చెడు ఆలోచనలకు దూరంగా ఉండి అల్లా పై విశ్వాసం ఉంచాలి. అసత్యాలు మాట్లాకూడదు. ఎవరితో గొడవలు పడకూడదు.

# నేటి తరం విద్యార్థులు ఉత్తమ విద్యతో పాటు క్రమశిక్షణ, మంచి నడవడికతో ఎదగాలి

**– సి ఐ కిరణ్ కుమార్**




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
నేటి తరం విద్యార్థులు ఉత్తమ ఫలితాలతోనే కాకుండా క్రమశిక్షణ, మంచి నడవడికతో ఎదగాలని సీఐ కిరణ్ కుమార్ ఆకాంక్షించారు. సోమవారం స్థానిక లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్ లో త్రివేణి పాఠశాల 10 వ వార్షికోత్సవ వేడుకలను ఫన్ ఫెస్ట్ పేరుతో అద్భుతంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీఐ కిరణ్ కుమార్ మాట్లాడుతూ చదువుకు సమాంతరంగా, క్రీడలు, ఆసక్తి, నైపుణ్యం గల రంగాల్లో రాణించే విధంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లలకు చేయూతనివ్వాలని అన్నారు. విద్య సంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ మాట్లాడుతూ ఒత్తిడితో కూడిన విద్యను వదిలి విద్యార్థులు ఇష్టపడి చదివేలా తమ పాఠశాల విద్యా విధానాన్ని రూపొందించినట్లు తెలిపారు. నేటి తరం విద్యార్థులకు అవసరమయ్యే అన్ని రంగాల్లో ఫౌండేషన్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గౌరవ అతిథిగా హాజరైన సింగరేణి పిఒ ప్రహ్లాద్ మాట్లాడుతూ ఉన్నత విలువలతో, గొప్ప ఆశయంతో ప్రారంభమైన త్రివేణి పాఠశాల విద్యార్థులు ఈ ప్రాంతానికి వన్నె తెచ్చారని, తన పిల్లలు కూడా ఈ పాఠశాలలోనే చదివి విదేశాలలో స్థిరపడ్డారని గుర్తు చేశారు. 100 శాతం ఉత్తీర్ణత తో పాటు 10/10 జిపిఏ సాధించడంలో పాఠశాల యాజమాన్యం చేపడుతున్న ప్రణాళిక ను ప్రిన్సిపల్ సరిత, ఇంఛార్జి వంశీ లు తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం నిర్వహిం చిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వీరేంద్ర చౌదరి, సిఆర్ఓ మురళీ కృష్ణ, పాల ప్రసాద్, శ్రీ పద్మ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గోపాలమిత్ర ఉచిత పశు వైద్య శిబిరం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
పెనుబల్లి మండలం గంగదేవి పాడు గ్రామంలో గోపాలమిత్ర ఉచిత పశువైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. జిల్లా పశుగణాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని పశు వైద్య అధికారి డాక్టర్ స్రుజనా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువులకు చూలు పరీక్షలు, కృత్రిమ గర్భధారణకు, గర్భకోశ వ్యాధులకు వైద్య పరీక్షల నిర్వహించారు. దూడలకు నత్తల నివారణ మందులను పంపిణీ చేశారు. పశువులకు రోగనిరోధక శక్తి, పాల దిగుబడికి పశువుల వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. పశువులకు పౌష్టికర దాణా, గ్రాసం తరవుగా అందించి అధిక పాల ఉత్పత్తి మెలకువలను పాడి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, మాలోతు రాధాకృష్ణ, కాకా వెంకటేశ్వర్లు, కుక్క తిరుపతిరావు, సూపర్వైజర్ టి వెంకటేశ్వర్లు, గోపాలమిత్రలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

PULIPATI PRASAD
COLLEGE OF PHARMACEUTICAL SCIENCES
(Approved by PCI, New Delhi, Affiliated to Kakatiya University Warangal)
Near Ammapalem, Thanikella (vill), Konijerla (m.d), Khammam (Dist), Telangana-507305
Email: pulipatipharmacollege@gmail.com Mobile: 8919673048, 7815841361

WALK-IN-INTERVIEW
On 06-03-2025 from 10.00 am to 4.00pm

Principal, Professors, Associate Professors and Assistant Professors
For Pharmaceutics, Pharmaceutical Chemistry, Pharmacology, Pharmacognosy, pharmaceutical Analysis

Send Your resume to our Email ID: pulipatipharmacollege@gmail.com
❖ Qualification, Experience and Salary asper PCI & University norms.
❖ Salary no bar for exceptional & extra-ordinary candidates.

❖ Venue: College Campus Sd/- Secretary /Correspondent

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ఓ

## -ఆరోగ్య కేంద్రంలో పలు రికార్డుల పరిశీలించిన భాస్కర్ నాయక్వ

## -ధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందికి నోటీసులు





**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా వైద్య అధికారి భాస్కర్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆకస్మిక తనిఖీలో డాక్టర్ భాస్కర్ నాయక్ రోగులకు అందించే మందుల నిలువను, సిబ్బందికి సంబందించిన హాజరు రికార్డులను పరిశీలించారు.జిల్లా వైద్య అధికారి తనిఖీ చేసే సమయంలో వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళ వైద్యురాలు సమయపాలన పాటించకపో వడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.జూలూరుపాడు ఏఎన్ఎం విధుల పట్ల నిర్లక్ష్యం వహి స్తున్న ఏఎన్ఎం తిరుపై అసహనం వ్యక్తం చేస్తూ మహిళా డాక్టర్, ఏఎన్ ఎం లకు షోకాజ్ నోటీస్ ఇవ్వవలసిందిగా మండల ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లును ఆదేశించారు.సిబ్బంది మొత్తం సమయ పాలన పాటించాలని,విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా రోగులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని ఆదేశించారు.ప్రభుత్వ వైద్యశాల లో సాధారణ ప్రసవల సంఖ్య పెంచే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఉండాలని ఆదేశించారు.ఫార్మసీ,రక్త పరీక్ష కేంద్రం,రికార్డ్ లను పరిశీలించారు.వేసవిలో తీవ్ర ఎండ తాపం కారణంగా ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా ఓఆర్ఎస్ పాకెట్ లను అందచేయాలని ఆదేశించారు .ఎన్సీడీ స్క్రీనింగ్ సమర్థవంతంగా నిర్వహించాలని డిఎం అండ్ హెచ్ఓ భాస్కర్ నాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు,సిహెచ్ఓ రామకృష్ణ,ల్యాబ్ టెక్నీషియన్ జగదీష్ ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలి

## -మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన మండల యువజన అధ్యక్షుడు వేముల నరేష్ బాబు..





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).**

మండలంలో అర్హులైన రైతులకు రుణమాఫీ అవ్వలేదని వారందరికీ రుణమాఫీ చేయాలని మండల యువజన అధ్యక్షులు నరేష్ బాబు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు విన్నవించుకున్నారు. సోమ వారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో కలిసి ములకలపల్లి మండలం లోని సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ లను సందర్శించారు. ఈ సందర్భంగా వారిని మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు కలిసి మండలంలోని రైతుల సమస్యలను వివరించారు. వ్యవసాయ పంట పొలాలకు నీరు లేక ఎండిపోతున్నాయని, త్వరగా సీతారామ ప్రాజెక్టు పనులు పూర్తి చేసి కాలువ ద్వారా రైతులకు నీళ్లు ఇవ్వాలని కోరారు. మండలంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన అధ్యక్షుడు గుంపుల రవితేజ, మండల యువజన నాయకులు లేళ్ళ భరత్, బోయినపల్లి అరవింద్ కుమార్, అవినాష్ కుమార్, బీరపోగు కొండలు, తుమ్మల- జారే అభిమానులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# మాజీ కార్పొరేటర్ చావ నారాయణరావు జన్మదిన వేడుక



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

మార్చి 3 ఖమ్మం నగరం 10వ డివిజన్ మాజీ కార్పొరేటర్ చావా నారాయణరావు స్థానిక సుందరయ్య నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో చావా నారాయణరావు ముఖ్యఅతిథిగా పాల్గొని కాలనీ వాసులు శాలవాలతో బొకేలతో కేక్ కేక్ కటింగ్ చేసి కాలనీవాసులు మధ్య ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో చావా మాట్లాడుతూ కాలనీవాసులు నా మీద చూపించిన ప్రేమ అనురాగం ఎప్పటికీ మర్చిపోలేనని సుందరయ్య నగర్ కాలనీకి ప్రజలకు ఏ సమస్య వచ్చినా సమస్యలను పరిష్కారం చాలా నారాయణరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య నగర కాలనీవాసులు ఎస్ వెంకటేశ్వర్లు, జి శ్రీనివాసరావు, మహమ్మద్ జావేద్, రంగా, స్వర్ణ నాగేశ్వరరావు, కొత్త రవికుమార్, రాధాకృష్ణ, ఈదా జానయ్య, కాలనీ మహిళలు, ప్రముఖ పత్రిక విలేఖరి పాగ యోనా తదితరులు పాల్గొని చాలా నారాయణరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.



# కోట మైసమ్మ తల్లి 9వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

## -ప్రజలు చల్లగా ఉండాలని కోరిన రాందాసు నాయక్





**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**

మండలంలోని పాపకొల్లు గ్రామంలో గ్రామ దేవత శ్రీ కోట మైసమ్మ తల్లి 9వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. వార్షికో త్సవానికి వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ హాజరైయ్యారు. కోట మైసమ్మ దేవస్థానం కమిటీ, ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతం అనంతరం జరిగిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పాల్గొని ప్రజలు చల్లగా ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు.వార్షికోత్సవానికి విచ్చేసిన భక్తులకు ఎమ్మెల్యే అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోట మైసమ్మ తల్లి దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసి మొక్కులు చెల్లించారు.

# తిరుమలాయపాలెం మండలంలో దయాకర్ రెడ్డి పర్యటన







**తిరుమలాయపాలెం : సూర్య(మేజర్ న్యూస్)**

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తిరుమలాయపాలెం మండలంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా తిరుమలాయపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైష్ణవి వాటర్ ప్లాంట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభి ంచారు. సిమెంట్ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా ఇటీవల వివాహం చేసుకున్న ఓ జంటను నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, గోళ్ల లింగయ్య, కొలిచలం వెంకటేశ్వర్లు, మాచర్ల నాగరాజు, వారా నాగరాజు, మద్దినేని వారినాథ్, తోట వెంకట్, వాసు, చింతకాయల యశ్వంత్, మాచర్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బందికి వైద్య పరిక్షలు: ఏఆర్ ఏసీపీ



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

పోలీస్ సిబ్బంది సంక్షేమ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాగుపండి మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ ప్రత్యూష ఆధ్వర్యంలో ఉచిత డెంటల్ వైద్య పరిక్షల శిభిరాన్ని నిర్వహించామని ఏఆర్ ఏసీపీ నర్సయ్య తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొని వైద్య పరిక్షలు చేసుకున్నారని తెలిపారు. నిరంతరం పన వత్తిడిలో వుండే పోలీస్? సిబ్బంది శ్రేయస్సు కోసమే ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఆర్ఐ అప్పలనాయుడు పాల్గొన్నారు.

# రియల్టర్ల మాయలో అక్రమ వెంచర్లు

-రియల్ మాయాజాలంలో ఏజెంట్ల పరిస్థితి" అడకత్తెరలో పోకచెక్క"

-కమీషన్ల ఆశతో రియల్ ఉచ్చులో ఏజెంట్లు..., -ఫ్రీ లాంచ్ ఉచ్చులో మధ్య తరగతి ప్రజలు

-క్షేత్ర-2 అక్రమ..అనుమతి లేని వెంచర్ లో చేతులు మారిన కోట్ల రూపాయలు....

-ఫిర్యాదుల పరంపరతో అనుమతులు అనుమానమే"..., -లబోదిబో అంటున్న మధ్యతరగతి ప్రజలు, ఏజెంట్లు....

-పెట్టుబడి చారానా....ఫ్రీలాంచ్ పేరుతో బారానా బరికిన క్షేత్ర-2 యాజమాన్యం.....

- విలేకరుల సమావేశంలో సమాచార హక్కు బాధ్యులు యన్. రాము




ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)

ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం, అమ్మపాలెం గ్రామంలో జరిగిన రియల్ ఎస్టేట్ మోసాలపై ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని సమాచార హక్కు చట్టం బాధ్యులు యన్. రాము ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇండో ఖతార్ రియల్ ఎస్టేట్ వెంచర్ యాజమాన్యం చేసిన అవకతవకల వలన ఎందరో మధ్య తరగతి ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ఇండో ఖతార్ రియల్ ఎస్టేట్ వెంచర్ ఆధ్వర్యంలో ధర్మస్థలి, క్షేత్ర - 1, క్షేత్ర - 2 వెంచర్ లో పలు అక్రమాలు జరిగాయని ఆరోపి ంచాం ం.ధర్మస్థలిలో ఇనాం బూములకు ఎలాంటి అనుమతులు పొందకుండానే రెండు ఎకరాలలో ప్లాట్లు చేసారని ఆరోపించారు. దశాబ్దాల కాలం నుంచి నక్షాలో ఉన్న జాలు కాలువను మూసివేసి... దానిపై రోడ్డు నిర్మించి అక్రమాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. నక్షాలో జాలు కాలువ లేనట్టుగా అధికారులను నమ్మించారని తెలిపారు. ఇనాం భూములలో కొంత భాగం ఓ.ఆర్.సి. అనుమతులు పొంది రెండు ఎకరాలను అక్రమ ంగా వెంచర్ వేసినట్లు పేర్కొన్నారు. క్షేత్ర-2 కు ఎలాంటి డిటిసిపి అనుమతులు కానీ, ఎల్.పి. నెంబర్ రాకుండానే కొందరు అధికారులను తమకు అనుకూలంగా మల్చుకుని అనుమతులు లేకుండా అక్రమ వెంచర్ వేసాడని ఆరోపించారు. ఒకసారి వెంచర్ లో నిబంధనలను పాటించకపోతే ఆ సంస్థకు ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదనే నిబంధనలు ఉన్నా అధికారులు అనుమతులు ఇవ్వడంలో అంతర్యం ఏంటని ప్రశ్నించారు. సామాన్య ప్రజలు, ఏజెంట్లు మోసపోకూడదని ముఖ్యమంత్రి కార్యాలయానికి నేరుగా గత నెల 19 వ తేదీన ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. 20 వ తేదీన ముఖ్యమంత్రి కార్యాలయం క్షేత్ర-2 అక్రమాలపై అత్యున్నత విచారణ చేయాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించినట్లు పేర్కొన్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ అధికారులకు సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. క్షేత్ర-2 వెంచర్ కు సంబంధించి ఎలాంటి ఉత్తరప్రత్యుత్తరాలు నిలుపుదల చేయాలని గత నెల 25 వ తేదీన యం.ఎ. యు.డి. ప్లానింగ్ డైరెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు. కమీషన్ ఆశతో ఫ్రీ లాంచ్ మోసాలకు గురి సామాన్య ప్రజలు మోసపోతారని... తిరిగి చెల్లించిన డబ్బులు రాబట్టాలంటే "గిరిప్రదక్షిణలు" చేసినా రావని పేర్కొన్నారు. ప్రజలు వాస్తవాలను తెలుసుకొని.... సొంత ఇంటి స్థలం కొనుగోలు చేయాలని కోరారు.

## మాదిగ పల్లెల నుండి మార్చి 5న ఖమ్మం రావాలి

-డప్పుల ర్యాలీని జయప్రదం చేయాలి

-ఎస్సీ వర్గీకరణ ఏ బి సి లుగా కాదు ఏబిసిడిలుగా వర్గీకరించాలి

-ఎంఆర్పిఎస్ ఎంఎస్పి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ ఏపూరి



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

ఎస్సీ వర్గీకరణ ఏ బి సి లుగా కాదు ఏబిసిడిలుగా వర్గీకరించాలని ప్రభుత్వాన్ని కోరిన ఎంఆర్పిఎస్ ఎంఎస్సీ జిల్లా ఇన్చార్జ్ ఏపూరి వెంకటేశ్వరరావు.మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మాదాసి వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరైన జిల్లా ఇంచార్జ్ ఏపూరి ఈ సందర్భంగా మాట్లాడుతూ...మాదిగ పల్లెల నుండి మార్చి 5న ఖమ్మం లో జరిగే డప్పుల ర్యాలీని జయప్రదం చేసి మాదిగ ల ఉనికిని చాటాలని కోరారు. ఎస్సీల్లోని దళిత దళారులను తరిమేద్దాం వర్గీకరణ సాధిద్దాం అన్నారు.ప్రభుత్వ పాలనలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో మార్చి 6 నుండి 10 వరకు డప్పుల ర్యాలీలను నిర్వహించాలని కోరారు.

హైదరాబాదులో మాదిగల జాతి ముద్దుబిడ్డ పద్మశ్రీ అవార్డు గ్రహీత కృష్ణమాదిగ నాయకత్వంలో జాతికి వెయ్యిళ్ళు భవిష్యత్తును అందించేందుకు నిర్వహించే లక్ష డప్పుల వేల గొంతుల విజయవంతనికై ఎమ్మార్పీఎస్ ఎంఎస్సీ అనుబంధ సంఘాల నాయకులు జాతిని ఐక్యం చేసి మరో పోరాటానికి సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు.మార్చి 5న ఉదయం 11 గంటలకు ఖమ్మంలో జరిగే డప్పుల ర్యాలీని జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరు సిద్ధపడాలని కోరారు.ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ పొట్టపెంజర బాలస్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తోళ్ల సురేష్ మాదిగ,మండల ఇంచార్జ్ ఎంఎస్పి జిల్లా నాయకులు తోళ్ల వెంకన్న మాదిగ,ఎంఎస్పి జిల్లా నాయకులు వడ్లముడి వెంకటేశ్వర్లు మాదిగ,ఎం జె ఎఫ్ జిల్లా నాయకులు దుడ్డేలసంజయ్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ జిల్లా నాయకులు పగిడికత్తుల వినయ్ మాదిగ మండల నాయకులు తోళ్ల వీరస్వామి, సురేపల్లి శీను, వడ్లముడి చందర్ రావు,నూకల చెన్నయ్య, వెంకటేశ్వర్లు చారి,కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదల స్థలాల జోలికొస్తే సహించం - సీపీఐ (ఎం)

ఇళ్ల స్థలాల బై బ్యాక్ కు వ్యతిరేకంగా కలెక్టరేట్ ముట్టడించిన సీపీఐ (ఎం) ముట్టడి

ఉద్రిక్తం, తోపులాట కలెక్టరేట్ లోకి చొచ్చుకెళ్లేందుకు యత్నించిన బాధితులు

పోలీసులకు, సిపిఎం కార్యకర్తలకు వాగ్వివాదం,శివాయిగూడెం కొత్త కాలనీ సమస్యలు పరిష్కరించాలి.

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు








రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్

మార్చి 3 ఖమ్మం : రఘునాథపాలెం మండలంలోని శివాయిగూడెం కొత్త కాలనీ సమస్యలు పరిష్కరించాలని, మరియు 900 మంది పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాల బై బ్యాక్ కు వ్యతిరేకంగా సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. ధర్నా చౌక్ నుంచి ప్రదర్శనగా బయలుదేరిన ఇళ్లసలాల బాధితులను పోలీసులు అడ్డుకోవడంతో ఆందోళన ఉద్రిక్తమైంది. ముట్టడికి వచ్చిన సిపిఎం శ్రేణులు, ప్రజలు కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద నుండి లోపలికి చొచ్చుకెళ్లేందుకు యత్నించారు. ఈ సందర్భంగా పోలీసులకు, కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. ఇళ్ల స్థలాలను గుంజుకోవద్దంటూ నినాదాలు చేశారు. ఈ ఆందోళనలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ పేదల ఇండ్ల స్థలాల జోలికి వస్తే సహించబోమని అన్నారు. రఘునాథపాలెం మండలంలోని ఈకాలనీలో పేదల ఇళ్ల స్థలాల బై బ్యాక్ ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. లేకపోతే ప్రజా ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోగా ఇచ్చిన స్థలాలను గుంజుకునే ప్రయత్నం చేయడం సరైంది కాదన్నారు. జిల్లా మంత్రులు, కలెక్టర్ జోక్యం చేసుకొని పేదలు ఇల్లు నిర్మించుకునేందుకు ఆటంకాలు కల్పించవద్దని అన్నారు. సీపీఐ(ఎం) పార్టీ అనేక దఫాలుగా నిర్వహించిన పోరాటాల ఫలితంగానే గతంలో ఖమ్మం నగరంలోని పేదలకు రఘునాథపాలెం మండలంలోని శివాయిగూడెం రెవిన్యూ లో ఇళ్ల స్థలాలు మంజూరు చేశారని అన్నారు. 15 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ సరైన వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నగరానికి అతి సమీపాన ఉన్న రఘునాథపాలెం మండలంలో పేదలకు కరెంటు లేకుండా నీటి సౌకర్యం లేకుండా జీవిస్తున్నారని వారు తెలియజేశారు. వెంటనే కాలనీలో మిషన్ భగీరథ పథకం కింద ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని పైపులైన్లు వేయాలని డిమాండ్ చేశారు. పట్టాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు, సిపిఎం రఘునాథపాలెం మండల అధ్యక్షులు ఎస్.నవీన్ రెడ్డి, ఎంఏ జబ్బార్, షేక్ మీరా సాహెబ్, మండల కార్యదర్శి భూక్య శ్రీనివాస్, షేక్ నాగుల్ మీరా, డివిజన్ నాయకులు షేక్ సైదులు, యర్రా రంజిత్, గుగులోత్ కుమార్, కూరపాటి శ్రీనివాస్, ప్రజా సంఘాల జిల్లా నాయకులు చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెంలో 50 పడకల ఆసుపత్రికి నిధులు మంజూరు

**-డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కృషితో నిధులు మంజూరు.**



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** ఎర్రుపాలెం లో 50 పడకల ఆసుపత్రి కి ప్రభుత్వం 22 వేలు కోట్లు నిధులు మంజూరు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి సోమవారం తెలిపారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ ద్వారా ఖమ్మం జిల్లా ఎరుపాలెం లో 50 పడకల కమ్యూనిటీ ఆసుపత్రిని త్వరలో పనులు ప్రారంభిస్తారు. ఇంతకాలం ప్రాథమిక వైద్యశాలలో మండలం ప్రజలు ఇబ్బందులు పడ్డారు. దీనికి తోడుగా 50 పడకలు ఆసుపత్రిని నిర్మించడంలో నియోజకవర్గంలో ప్రజలకు వైద్య పరంగా కష్టాలు తీరనున్నాయి . సాధారణ జబ్బులు.. స్పెషలిస్ట్ ఉన్నటువంటి.. స్థాయి డాక్టర్లు హెల్త్ సెంటర్ కు అందుబాటులో రానున్నారు. తాజా నిర్ణయంతో నిరుపేద మధ్యతరగతి వర్గాలకు ఉచిత వైద్యం అందుబాటులోకి రానున్నదని, హెల్త్ సెంటర్ కు జీవో జారీ చేసిన డిప్యూటీ సీఎం ఆర్థిక మంత్రి మల్లు బట్టి విక్రమార్కకు కృషి మరువరానిది అని సుధాకర్ రెడ్డి అన్నారు.

# మా గ్రామంలో ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

**ఖమ్మం రూరల్ సూర్య న్యూస్ :**



ఆదర్శ గ్రామం ఆరెంపుల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు అర్హులకు అన్యాయం. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి. సిపిఎం డిమాండ్. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన నాలుగు గ్యారెంటీ లు అమలు చేయుటకు పైలెట్ ప్రాజెక్టు కింద ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామాన్ని ఎంపిక చేశారు. గ్రామంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సిపిఎం పాలేరు డివిజన్ కమిటీ సభ్యులు పెరుమాళ్ళ పల్లి మోహన్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు. ఆరెంపుల సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆరెంపుల గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పెరుమాళ్ళ పల్లి మోహన్ రావు మాట్లాడుతూ గ్రామంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని గ్రామసభ సందర్భంగా జిల్లా స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు గ్రామస్తులకు హామీ ఇచ్చినారు. గ్రామంలో ఉన్న అర్హులైన వారందరూ కూడా తమకిల్లు వస్తుంద ని చాలా ఆశప డ్డారు. వారి ఆశలన్నీ ఆవిరి అయిపోయాయని సిపిఎం పాలేరు డివిజన్ కమిటీ సభ్యులు పెరుమాళ్ళ పల్లి మోహన్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో గ్రామ సభ సందర్భంగా అధికారులు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయాలని ఆదేశాలిచ్చారని దానికి అనుగు ణంగా గా గ్రామంలో ఉన్న అన్ని పార్టీల వారు ప్రజలందరూ కూర్చొని 157 మంది లబ్ధిదారులను గుర్తించారని తర్వాత అధికారులు కావాలని జాబితాని కుదించారని రోజుకు ఒక మాట చెబుతూ ప్రజల్ని ఇబ్బందులు గురి చేస్తున్నారని విమర్శించారు. కొంతమందిని ఇల్లు మంజూరైనది ఇల్లు కూల్చుకోమని హామీ ఇచ్చారని తీరా నీ కు ఇల్లు రాలేదు ఎల్ త్రీ లో మీ పేరు ఉందని చెబుతున్నారు. ఇల్లు కూల కొట్టుకున్నవారు ఏమి చేయాలో అర్థం కాక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గ్రామంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూ చేసేంతవరకు సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో అనేక రకాల పోరాట నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ళకు అనఅర్హులు గా ప్రకటించిన అర్హులైన వారికి హామీ ఇచ్చారు . అర్హులైన ప్రతి ఒక్కరికి ఎలాంటి షరతులు లేకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించిన నమూనాలను కాకుండా ప్రజలకు లబ్ధిదారులకు అనుకూలంగా ఉండే విధంగా ఇల్లు నిర్మించుకున్న దానికోసం ఆకాశం కల్పించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి వల్లూరు సీతారామరెడ్డి పార్టీ నాయకులు గుండె తిరపయ్య షేక్ పాష చిర్రా లాలు సాదక్ అంజద్ అనిల్ వెంకటేశ్వర్లు గుండె గోపి మరియు ఇందిరమ్మ ఇల్లు కు అర్హులైన లబ్ధిదారులు. అనంతరం పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ వినతి పత్రం అందజేశారు.

## శివాలయంలో అన్నప్రసాద వితరణ..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).**

మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో సోమవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, మహాన్యాస రుద్రాభిషే కాలు, నాగ హారతి కార్యక్రమాలు నిర్వహించారు. హెచ్ఇఎస్ కంపెనీ మంతెన కేశవరావు కుటుంబీకులు అన్న ప్రసాద వితరణ చేశారు . ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ప్రతి సోమవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, అన్న ప్రసాద వితరణ చేసే భక్తులు 9959108107 ను సంప్రదించి ముందుగా పేరు నమోదు చేసుకోవాలని తెలియజేశారు.



### ఈ నెల 9 తేదిన ఖమ్మంలో జరిగే కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న)

# 9వ వర్ధంతి సభను జయప్రదం చేయండి...ఆవుల అశోక్.

**-మాస్ లైన్ నాయకులు వాల్పోస్టర్ ఆవిష్కరణ..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మార్చి3) మండల కేంద్రంలోని ఒక సమావేశంలో ఆవుల అశోక్ మాట్లాడుతూ..మిత,అతి వాదాలకు వ్యతిరేకంగా ప్రజాపంథాకై పోరు సలిపిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న 9వ వర్ధంతి సభను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ రవన్న మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్చి 9వ తేదీన ఉదయం 11 గంటలకు ఖమ్మంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యాలయం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ సోమవారం సింగరేణి మండల కేంద్రంలో రవన్న వాల్ పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆవుల అశోక్ మాట్లాడుతూ.. కామ్రేడు రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న రెండు తెలుగు రాష్ట్రాల విప్లవోద్యమ నాయకుడని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా,ఆ తర్వాత న్యూడెమోక్రసీ పార్టీకి దాదాపు రెండున్నర దశాబ్దాలకు పైగా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడని ఆయన తెలిపారు. కేంద్ర కమిటీ నాయకునిగా ఉన్నాడని ఖమ్మం,వరంగల్, పశ్చిమగోదావరి ఏజెన్సీ ఉద్యమానికి దశాబ్దాల కాలం పునాదులు వేస్తూ తీవ్ర కృషి కొనసాగించాలని ఆయన తెలిపారు. ఆనాడు పార్టీ తనకు అప్పగించిన ఏజెన్సీ ప్రతిఘటన దళాల రక్షణకు,వాటిని నిలబెట్టుటకు శత్రుదాడులను ఎదుర్కొని దళాలను ఉద్యమాన్ని, నిలబెట్టడానికి తన జీవితాన్నంతా రంగరించికృషి చేశాడని,అలానే మైదాన ప్రాంత ఉద్యమ అండదండలు లేకుండా ఏజెన్సీ ఉద్యమం నిలబడదని విశ్వసించి మైదాన ప్రాంత ఉద్యమ నిర్మాణానికి తీవ్రకృషి చేశాడని ఆయన తెలిపారు. పార్టీలో 1980 నుంచి కామ్రేడ్ డివీకే,వివిల నాయకత్వంలో అతివాద, అవకాశవాద పంథా కు వ్యతిరేకంగా అంతర్గత పోరాటం జరిగిందని,సరైన ప్రజా పంథా కోసం విప్లవో ద్యమాన్ని సరైన దిశలో నడిపేందుకు అవసరమైన యోగం ఎత్తుగడల కోసం కూడా అంతర్గత పోరాటం నడిచిందని ఆయన తెలిపారు ఈ అంతర్గత పోరాటంలో కామ్రేడ్ రవన్న దృఢంగా నిలబడ్డాడని ఆయన తెలిపారు. రాష్ట్రంలో మెజారిటీ ఉద్యమాన్ని తమ వెనుక నిలబెట్టుకోవడమే కాకుండా ఆ ఉద్యమాన్ని సంఘటితం చేసుకుంటూ రాష్ట్రంలో ప్రజాపంథా కు రాజకీయ సైద్ధాంతిక,నిర్మాణ గుర్తింపును తెచ్చారని ఆయన తెలిపారు. 13 సంవత్సరాల సమీక్షలో కానీ,20 సంవత్సరాల సమీక్షలో గాని జరిగిన తప్పుల నుంచి నేర్చుకొని విలువైన పాటలతో ప్రజా పంథా లో పట్టాలెక్కించే వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. 1969లో రవన్న డిగ్రీ ని వదిలేసి,ఎస్ఎఫ్ లో కామ్రేడ్ బత్తుల వెంకటేశ్వరరావు పనిచేస్తూ ఆ తరువాత 1970,72 ప్రాంతం నాటికి రహస్య జీవితంలోకి వెళ్ళాడని,50 సంవత్సరాల పాటు రహస్య జీవితం గడుపుతూనే పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో 2016 మార్చి 9న బ్రెయిన్ స్ట్రోక్ గురై అమరుడయ్యాడని ఆయన తెలిపారు. నిజామాబాదు నుంచి తూర్పుగోదావరి దాకా ఏజెన్సీ,మైదాన ఉద్యమంలో ఆయన చేసిన కృషి,పట్టుదల,మెలకువ ఉద్యమాన్ని న్ని నిలబెట్టడంలో ఓపికతో కూడిన కృషి ఎంతో విలువైనదని ఆయన తెలిపారు. కామ్రేడ్ రవన్న 1969,70 ప్రాంతంలో ఆనాడు చార్మజుందార్ లైన్లో కొంత కాలం పనిచేశారని ఆ తర్వాత 1972 నాటికి ఆచరణ క్రమంలో దానిని అతివాద పంథాగా గుర్తించాడని ఆయన తెలిపారు. ఆ పంథా నుంచి బయటకు వచ్చి ప్రజా పంథాలో విప్లవోద్యమ నిర్మానం జరగాలని భావించి,కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి, రామ నర్సయ్య,గడ్డం వెంకటరామయ్య తదితరులతో కలిసి పనిచేయడం ఆరంభించాడని ఎక్కువకాలం ఏజెన్సీ బాధ్యతలు తీసుకున్నాడని తెలిపారు. నేడు సమాజంలోని అన్ని రంగాలను పెట్టుబడి నియంత్రి



స్తుందని, సరుకుల మార్కెట్ సమాజాన్ని, మనుషుల మస్తిష్కాలను ముంచి వేస్తున్నారని ఆయన తెలిపారు. దశంలో పెట్టుబడుదారీ విధానం అభివృద్ధి చెందుతున్నా ఈ క్రమంలోనే పెట్టుబడికి మనువాదానికి జత కుదిరి మనువాదం ఫాసీజంగా దేశంలో దూసుకు వచ్చిందని,మతం పేర అగ్ని కీలలు మతోన్మాదం జడలు విప్పి,దేశ ప్రజలను కాల్చుక తింటున్నదని ప్రశ్నించే వారిని లేకుండా చేస్తున్నదని ఆయన తెలిపారు. రవన్న స్మారకోపన్యాసాలలో ప్రసంగపాఠాలుంటాయని ,ఫాసిజం వర్గ వైరుధ్యాలు" అంశంపై విద్యా పరిరక్షణ కమిటీ జాతీయ నాయకులు డి రమేష్ పట్నాయక్ ప్రసంగిస్తారని, మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చెల రంగయ్య అధ్యక్షత వహిస్తారని,మను స్మృతి మార్కెట్ సంస్కృతి అంశంపై సీనియర్ సంపాదకులు కే సతీష్ చందర్ ప్రసంగిస్తారని, మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కే రమ అధ్యక్షత వహిస్తారని,రవన్న జీవితము సైదాంతిగా కృషి అనే అంశంపై మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామ చందర్ ప్రసంగిస్తారని, రవన్న మెమోరియల్ ట్రస్టు జిల్లా చైర్మన్ గుర్రం అచ్చయ్య అధ్యక్షత వహిస్తారని వారు తెలిపారు. కనుక,మార్చి9వ తేదీన ఉదయం11 గంటలకు జరిగే రవన్న 9వ వర్ధంతి సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన కార్యదర్శి టీ ఝాన్సీ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ డివిజన్ నాయకులు గూగులోత్ తేజ నాయక్ ఎన్వి రాకేష్ మండల నాయకులు ధారావత్ సక్రు పుల్లకాని సత్తిరెడ్డి బాలు పాల్గొన్నారు.

## ఘనంగా 10వ డివిజన్ మాజీ కార్పొరేటర్ చావా నారాయణరావు జన్మదిన వేడుకలు

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

10 డివిజన్లోని ఇంద్రానగర్ సుందరయ్య నగర్ కాలనీ వాసులు గుండ్లపల్లి శ్రీనివాసరావు బీసీ జేఏసీ నాయి బ్రాహ్మణ ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో నాయకులు చావా నారాయణ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినారు కాలనీవాసులు మాట్లాడుతూ నారాయణరావు ఎల్లవేళలా మాకు అన్ని విధాలుగా అండగా ఉంటూ మాకు ఏ సమస్య వచ్చినా పరిష్కారం చూపుతూ మా కాలనీ డెవలప్మెంట్ కి మాకు అన్ని విధాలుగా సహకరించిన చావా నారాయణ రావు జన్మదిన వేడుకలను మా కాలనీవాసుల సమక్షంలో జరుపుకొనడం మాకు చాలా ఆనందంగా ఉందని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కాలనీవాసులు కోరుతున్నామన్నారు. చావా నారాయణ రావు మాట్లాడుతూ నేను గత కొన్ని సంవత్సరాలుగా డివిజన్ లోని ప్రజల సమస్యలపై నేను ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటున్నానని మరల మీకు నా శక్తి వంచన లేకుండా డివిజన్ డెవలప్మెంట్ విషయంలో అలాగే మీ అందరికీ సేవ చేసుకునే విషయంలో మీకు అందుబాటులో ఉంటానని నా జన్మదిన వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించిన కాలనీవాసులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ




కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు గుండ్లపల్లి పుణ్యవతి ఎండి హుస్సేన్ బి షేక్ జావిద్ ఎండి యాకూబలి శీలం వెంకటేశ్వర్లు ఎస్ కే మూసా మౌనిక గోర్బి లక్ష్మి పద్మ మేకల తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

---

## యాసంగి పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలి

**– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-రాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలి**

**-వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు**

**-రిజర్వాయర్ ల నుండి విడుదల చేసే నీటిని సమర్ధవంతంగా వినియోగించాలి**

**-యాసంగి సాగు నీటి సరఫరా, గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు, ప్లాస్టిక్ ఫ్రీ, తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**






**ఖమ్మం (సూర్య బ్యూరో):**

యాసంగి పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి యాసంగి పంటలకు సాగునీటి సరఫరా, గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు, ప్లాస్టిక్ ఫ్రీ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ యాసంగి పంటల సంరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిజర్వాయర్ల నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను సమర్ధవంతంగా వినియోగించాలని అన్నారు. గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు చేస్తూ పిల్లలకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్ లో ప్లాస్టిక్ బాటిల్స్ నిషేధించామని, స్టీల్ బాటిల్స్ మాత్రమే వినియోగిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద ఏర్పాటు చేసిన టీ స్టాల్స్ లో కూడా ప్లాస్టిక్ నిషేధించామని అన్నారు. జిల్లాలో మండలాల్లోని తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు ప్లాస్టిక్ ఫ్రీ చేశామని అన్నారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకొని రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలని, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఎస్ఇ లు వాసంతి, ఎం. వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, అధికారులు, పాల్గొన్నారు.

---

## పాదచారిని ఢీకొట్టిన కారు

**– రోజువారి కూలీ మృతి**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



పెనుబల్లి మండలం ఎడ్ల బంజర్ గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇమ్మడి భాస్కర్ (55) దుర్మరణం చెందాడు. పెనుబల్లి మండలం ఎడ్ల బంజర్ గ్రామంలో రోడ్డు నడుచుకుంటూ దాటుతుండగా కొత్తగూడెం నుండి వియ్యం బంజర వైపు వస్తున్న కారు వేగంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి హుటాహుటిన ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృత్యువాత చెందాడు. మృతుడు కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తుంటాడు. మృతుడికి భార్య ఒక కుమార్తె ఒక కుమారుడు ఉన్నారు. పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు దుఃఖ సాగరంలో మునిగిపోయారు. వియ్యం బంజర పోలీసులు ఘటనస్థలికి చేరుకుని పరిశీలించి విచారణ చేపట్టారు.

---



**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల లో శ్రీపాల్ రెడ్డి ఘన విజయం.**

**మొత్తం శ్రీపాల్ రెడ్డికి వచ్చిన ఓట్లు 13969**

---

## గంజాయి నిర్మూలనలో ప్రతిభ కనపరిచిన

**-హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్**

**-రాష్ట్ర ఎక్సైజ్ భవన్ లో నగదు ప్రశంస పత్రం అందించిన**

**-ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్,ఐపీఎస్**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఎక్సైజ్ శాఖ నేలకొండపల్లి పరిధిలో గంజాయి నిర్మూలన ప్రత్యేక కార్యచరణ లో భాగంగా గంజాయిని తరలిస్తున్న ముఠాను చేకచక్యంగా పట్టుకుని నిర్బంధించిన శాఖ సిబ్బందిని గౌరవిస్తూ రాష్ట్ర ఎక్సైజ్ భవన్ లో శాఖ అధికారులు ప్రశంస పత్రం, నగదును అందించారు. గంజాయిని తరలిస్తున్న వారిని పట్టుకున్న సిబ్బందిని అభినందించారు. ప్రశంసా పత్రం నగదు పొందిన వారిలో హెడ్ కానిస్టేబుల్.పి. శ్రీనివాసరావు,కానిస్టేబుల్స్.జే రామారావు,ఎం.లాలు, వి.వెంకటేశ్వర్లు, ఎస్. బలరాం,డి.సునీత ఉన్నారు.

---

## అఖిలపక్ష రైతు సంఘాలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతులు ధర్నా కార్యక్రమం

**– పాల్గొన్న ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్**




**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రైతులు పండించిన మిర్చి పంటకి గిట్టుబాటు ధర లేక అవస్థలు పడుతున్న రైతన్నకి ధైర్యాన్ని ఇవ్వడానికి నేడు ఖమ్మం జిల్లాలో అఖిలపక్ష రైతు సంఘాలు ఏర్పాటు చేసిన రైతులు ధర్నా కార్యక్రమంలోఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బి.ఆర్. ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ , రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, బొమ్మెర రామ్మూర్తి , వీరు నాయక్ తో కలిసి రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతు ధర్నాలో పాల్గొన్నారు.మిర్చి రైతులకు న్యాయం చేయాలని కోరుతూ, ఖమ్మంలో మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా తాతా మధుసూదన్ మాట్లాడుతూ, మిర్చి రైతులకు సరైన మద్దతు ధర లభించేందుకు కృషి చేయాలని, క్వింటాల్‌కు రూ. 25,000 మద్దతు ధర ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సమస్యలపై సమగ్రంగా పరిశీలించేందుకు ప్రత్యేక కమిటీను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే, మిర్చి రైతుల తరపున భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ పోరాటం చేస్తుందని ఎమ్మెల్సీఖమ్మం జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ స్పష్టం చేశారు. రైతుల శ్రేయస్సు కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, ఈ డిమాండ్లను నెరవేర్చే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ ధర్నాలో బీఆర్ఎస్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీల నేతలు, రైతు సంఘాల ప్రతినిధులు, మిర్చి రైతులు పాల్గొన్నారు. మిర్చి రైతుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సి .పి. ఐ, సి.పి.ఎం,బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, రైతులు రైతు అనుబంధ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మేస్త్రీలదే కీలక పాత్ర**
**-ఇందిరమ్మ ఇండ్ల మేస్త్రీలకు శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)– కొత్తగూడెం ప్రగతి మైదానంలో జరిగిన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఇండ్ల నిర్మాణంలో మేస్త్రీలదే కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్స్ ( న్యాక్ ) వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల మేస్త్రీల శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణంలో నాణ్యత, గట్టితనం ఉండేలా, వ్యయాన్ని తగ్గించేలా, ఇంటి నిర్మాణ సామగ్రి వృథా కాకుండా సద్వినియోగం చేసుకోవడం వంటి అంశాలపై మేస్త్రీలకు శిక్షణ ఇస్తున్నారని అన్నారు. పేదలకు తక్కువ ఖర్చుతో పటిష్ఠంగా, పూర్తి భద్రతతో ఇండ్లు ఎలా నిర్మించాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఇంటిని 400 చదరపు అడుగుల లోపు నిర్మించాలని సూచించారు. ప్రభుత్వం అందజేసే రూ. 5లక్షలతో క్వాలిటీతో ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భాగంగా నాలుగు దశల్లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మొదటి విడతగా బేస్మెంట్ పూర్తి అయిన తర్వాత లక్ష రూపాయలు, రెండవ విడతగా గోడల నిర్మాణం పూర్తి అయిన తర్వాత లక్ష 25 వేల రూపాయలు, మూడవ విడత స్లాబ్ పూర్తయిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, నాల్గవ విడతగా ఇంటి నిర్మాణం పూర్తి అయిన తరువాత లక్ష రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పేదలకు నిర్మించే ఇండ్లను నాణ్యంగా, దృఢంగా నిర్మించాలన్నారు. ఆరు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా మేస్త్రీలకు టీ షర్ట్ లు, హెల్మెట్, బ్యాగు పంపిణీ చేశారు. శిక్షణ కార్యక్రమంలో 30 మంది మేస్త్రీల కు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శంకర్, మెప్మా పి డి రాజేష్, మ్యాక్ అధికారిని హెప్సిబా , ఇన్స్ట్రక్టర్ కరుణాకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మార్గదర్శిని స్కూల్లో అంగరంగ వైభవంగా విద్యార్థులవీడ్కోలు పండగ.







ఇల్లందు టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్)– పట్టణంలోని ప్రభుత్వ తెలుగు మీడియం స్కూల్ మార్గదర్శిని హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది. తొలుత మార్గ దర్శిని హై స్కూల్ డైరెక్టర్లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం పదో తరగతి విద్యార్థులు ఈ పాఠశాలలో చదివిన తీరును ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను వారు బోధించిన భవిష్యత్తు సూచనలను నెమరు వేసుకుంటూ విద్యార్థులు తమ అనుభవాలను 9వ తరగతి విద్యార్థులకు తెలిపారు. పాఠశాల హెడ్మాస్టర్ యాదగిరి రాంబాబు డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, అరవపల్లి రాధాకృష్ణన్లు ఈ పాఠశాల లోని ప్రతి విద్యార్థిని వ్యక్తిగతంగా వారు చదువుతున్న తీరుతెన్నులను ఎప్పటికప్పుడు పరిశీలించే వారని తగు సూచనలను అందించే వారిని క్రమశిక్షణగా పాఠాలను బోధిస్తూ ఉన్నత స్థితిలోకి రావడానికి ఎన్నో విలువైన సూచనలు అందించారని, ఈ పాఠశాలలో చదివిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా, రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించి పెట్టిన గొప్ప విద్యా సంస్థ అని తమ పాఠశాలను కొనియాడారు అనంతరం మార్గదర్శిని హై స్కూల్ డైరెక్టర్లు ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, అరవపల్లి రాధాకృష్ణ, యాదగిరి రాంబాబులు మాట్లాడుతూ హైస్కూల్ విద్య అనేది విద్యార్థి జీవితంలోను, యవ్వన దశలోను మర్చిపోలేని అంశమని వారు అన్నారు. పదవ తరగతి పరీక్షలు మరో 15 16 రోజులలో ఉన్నందున సమయాన్ని వృథా చేయకుండా ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి సబ్జెక్టులో మంచి మార్కులు వచ్చే విధంగా కష్టపడి చదవాలని తెలిపారు. టెన్త్ ఇంటర్ డిగ్రీ లలో చదివిన తీరును బట్టి భవిష్యత్తులో మంచి ఉద్యోగాన్ని పొందుతారని జీవితాన్ని బంగారు భవిష్యత్తులోకి తీసుకుపోయే విధంగా ఉంటుందన్నారు. నిర్లక్ష్యంగా చదివిన వారు తమ బావి జీవితం నిర్లక్ష్యానికి గురై ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడతారని తెలిపారు. విద్యార్థులు చదివిన ప్రతి తరగతిలోనూ ప్రతి సబ్జెక్టును కులంకాశంగా చదివితే మంచి మార్కులు వస్తాయి అని తెలిపారు. విద్యార్థి దశలోను యవ్వన దశలోను క్రమశిక్షణ నీతి నిజాయితీని కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని వారు తెలిపారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు హైలైట్గ నిలువడమే కాకుండా చప్పట్లుతో తల్లిదండ్రులు విద్యార్థులు విద్యార్థులు కేరింతలు కొట్టారు. అనంతరం మార్గదర్శిని హైస్కూల్ ఉపాధ్యాయులను డైరెక్టర్లు అరవపల్లి రాధాకృష్ణ తమలపాటి వెంకటేశ్వరరావు యాదగిరి రాంబాబులు శాలువా తో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆవుల భాస్కరరావు,శ్రీనివాస్ రావు, ఓ వెంకన్న, కంది గోపి, సతీష్, భగవాన్ దాస్, రాము, అజిత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# కారుణ్య నియామకాల కొరకు ముఖాముఖీ



ఇల్లందు సూర్య( మేజర్ న్యూస్)– ఇల్లందు ఏరియా జి.యం. వి.కృష్ణయ్య ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి వారసుడికి జి.యం కార్యాలయం లో సోమవారం నాడు ముఖాముఖీ (ఇంటర్వ్యూ) నిర్వహించడం జరిగినది. ఈ సందర్భముగా యస్ ఓ టూ జి.యం రామస్వామి మాట్లాడుతూ ఇల్లందు సెక్యూరిటీ డిపార్టుమెంట్ నుండి కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి వారసుడికి వారి కుటుంబ సభ్యుల, సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అన్నివివరాలు నమోదు చేయడమైనదని, ఇంటర్వ్యూలు పూర్తి అయిన తరువాత అందరిని వైద్యపరీక్షల కొరకు పంపించి ఆ తరువాత నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందని రామస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.జి.యం. (పర్సనల్) జి.వి.మోహన్ రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ రామకృష్ణ, అపర్ణ, రత్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 9న హైదరాబాదులో పద్మశాలి సంఘ అఖిలభారత మహాసభ

**– జయప్రదం చేయాలంటూ పోస్టర్ ను ఆవిష్కరించిన కుల పెద్దలు**



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–ఈనెల 9న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జరిగే అఖిలభారత పద్మశాలి సంఘం 17వ మహాసభను , అదేవిధంగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం 8 వ మహాసభను జయప్రదం చేయాలని ఇల్లందు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఊస కోయిల రాజేశ్వరరావు, గంగుల రఘుబాబు కోరారు. ఈ సందర్భంగా సోమవారం నాడు స్థానిక పట్టణ పద్మశాలి సంఘ భవనంలో జరిగిన సమావేశంలో సభలకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం పట్టణ పద్మశాలి సంఘం ఇల్లందు అధ్యక్ష కార్యదర్శులు ఊస కోయల రాజేశ్వరరావు, గంగుల రఘుబాబు లు మాట్లాడుతూ మార్చి 9న హైదరాబా ద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహించే మహాసభలు ఉదయం 10 గంటల నుండి ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళితో పాటు ఆల్ ఇండియా పద్మశాలి సంఘం, తెలంగాణ పద్మశాలి సంఘం నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ మహాసభలలో పద్మశాలి సంఘం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను చర్చిస్తారని, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలి సంఘాన్ని ఇంకా పటిష్టంగా నడుపుకోవడానికి ఈ మహాసభలు దోప దోహదపడతాయని వారు తెలిపారు. కావున పద్మశాలి కుల బాంధవులందరూ ఈ మహాసభలలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పట్టణ పద్మశాలి సంఘం ఇల్లందు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పాదచారిని ఢీకొట్టిన కారు

## రోజువారి కూలీ మృతి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...** పెనుబల్లి మండలం ఎడ్ల బంజర్ గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇమ్మడి భాస్కర్ (55) దుర్మరణం చెందాడు. పెనుబల్లి మండలం ఎడ్ల బంజర్ గ్రామంలో రోడ్డు నడుచుకుంటూ దాటుతుండగా కొత్తగూడెం నుండి వియ్యం బంజర వైపు వస్తున్న కారు వేగంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి హుటాహుటిన ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృత్యువాత చెందాడు. మృతుడు కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తుంటాడు. మృతుడికి భార్య ఒక కుమార్తె ఒక కుమారుడు ఉన్నారు. పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు దుఃఖ సాగరంలో మునిగిపోయారు. వియ్యం బంజర పోలీసులు ఘటనస్థలికి చేరుకుని పరిశీలించి విచారణ చేపట్టారు.

# విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయాలి : ఐటిడిఏ పీవో బి రాహుల్





భద్రాచలం /దుమ్ముగూడెం,సూర్య (మేజర్ న్యూస్ )– గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న బాల బాలికలు పదవ తరగతి వరకు కోర్సులను విజయవంతంగా పూర్తి చేసి తదుపరి కోర్సులు ఏమి చదివితే ఎటువంటి ప్రయోజనం ఉంటుందన్న ఆలోచనకు వచ్చి జీవితంలో సాధించాల్సిన గోల్ ఒకటి ఏర్పాటు చేసుకొని ముందుకు పోతే అనుకున్నది సాధించవచ్చని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ విద్యార్థినిలకు సూచించారు . సోమవారం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండలం రామచంద్రుని పేట గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ప్రేరణ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థినిలే కాక ఎనిమిదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు భవిష్యత్తులో ఏ రంగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో, ఇప్పటినుండే కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించే ఉద్దేశంతో విద్యా ఉద్యోగ సమాచారం కోసం ఈ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇది ఎంతగానో విద్యార్థులకు విద్యార్థులకు ఉపయోగపడుతుందని దీన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా సంబంధిత ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బాలబాలికల్లో అంతర్గతంగా దాగి ఉన్న టాలెంట్ను గుర్తించి వారిలో విద్యా ప్రమాణాలు మరింత పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా తర్ఫీదు ఇవ్వాలని, పదో తరగతి పరీక్షలలో ఉత్తీర్ణులు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు తదుపరి కోర్సులపై వారికి పూర్తిగా అవగాహన కల్పించాలని అన్నారు. విద్యార్థినిలు తప్పనిసరిగా పదవ తరగతి కాగానే ఒక గోల్ ఏర్పాటు చేసుకొని సామర్థ్యాలను పెంచుకోవాలని, ప్రతిరోజు పాఠశాలల్లో పెట్టిన చార్టులు గమనించి వాటిలోని సారాంశాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని అన్నారు. కెరీర్ గైడెన్స్ పై మీ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ శాఖల లో పనిచేసే నిష్ణాతులైన ఉద్యోగస్తులు వారు ఉద్యోగాలు ఎలా పొందారు వాటికి సంబంధించిన సాధక బాధల గురించి విపులంగా వివరించారని, ప్రతి ఒక్కరు శ్రద్ధగా విన్నారు, కాబట్టి భవిష్యత్తులో మీరు ఏమి కాదల్చుకున్నారు ఇప్పటినుంచే ప్రణాళికల రూపొందించుకొని ముందుకు పోవాలని అన్నారు. చాలామంది విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో ఏమి కాదల్చుకున్నారో చాలా విపులంగా చెప్పారని, చాలా సంతోషం మీ తల్లిదండ్రులు మీ మీద ఎంతో నమ్మకముతో మీ భవిష్యత్తు బాగుపడాలని కాయకష్టం చేసుకుంటూ మిమ్మల్ని చదివిస్తున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి కోరిక నెరవేర్చాలని అన్నారు. నేను చదువుకునే రోజుల్లో నా యొక్క గోలు పైలెట్ కావాలని అనుకునేవాడినని, కానీ ఎనిమిదో తరగతి వరకు చదివే రోజులలో ఐఏఎస్ ఆఫీసర్ మా పాఠశాలకు రావడం వలన ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ఐఏఎస్ కావాలని అనుకున్నానని, కానీ అనుకోని సమయంలో విద్యుత్ శాఖలో ఏఈగా విధులు నిర్వహించానని, నా యొక్క స్నేహితుని సలహా వలన ఆయన ఇచ్చిన స్ఫూర్తితో నేను ఐఏఎస్ ప్రిలిమినరీ పరీక్షలు రాసి ఐఏఎస్ గా సెలెక్ట్ అయ్యానని, కావున విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి అనుకున్నది సాధించే వరకు పట్టుదలగా చదివి మంచి ఉద్యోగాలు సాధించుకొని జీవితంలో స్థిరపడాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏవో మరియు స్పెషల్ ఆఫీసర్ సున్నం రాంబాబు, ఏ సి ఎం ఓ రమణయ్య, ఏటీడీఓ అశోక్ కుమార్, ఎంఈఓ సమ్మయ్య, తాసిల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో రామకృష్ణ, హెచ్ఎంలు నరసింహారావు, బట్టు రాములు, సోమశేఖర్, నరేందర్, సర్వేశ్వర దొర మరియు వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వమే నేరుగా సంక్షేమ బోర్డు పథకాలను కార్మికులకు అందించాలి



**– ఏఎల్ఓ కు వినతిపత్రం అందజేసిన ఐఎఫ్టియు నాయకులు.**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టొద్దని,ప్రభుత్వమే నేరుగా సంక్షేమ బోర్డు పథకాలను కార్మికులకు అందించాలని సోమవారం అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,రాష్ట్ర నాయకులు ఎండి. రాసుద్దిన్,భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు రావూరి ఉపేందర్ రావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కై మార్చి 4న జిల్లా లేబర్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించాలని వారు తెలిపారు. సోమవారం ఇల్లెందు సీతారామ పెట్రోల్ బంకు దగ్గర భవన నిర్మాణ కార్మికుల అడ్డవద్ద ఏర్పాటుచేసిన ప్రచార మీటింగ్లో వారు పాల్గొని మాట్లాడారు. ప్రాణాలను పణంగా పెట్టి నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మిక కుటుంబాలు దుర్భరమైన జీవనం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని కార్మిక సంఘాల ప్రతినిధులతో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని,ప్రమాద బీమా10లక్షల రూపాయలు ఇవ్వాలని,55 సంవత్సరాలు నిండిన కార్మికులకు నెలకు10వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని,కార్మికుల అడ్డాల వద్ద కనీస సదుపాయాలు కల్పించాలని, కార్మికులందరికీ పక్కా గృహాలు,రేషన్ కార్డులు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఇల్లందు లేబర్ కార్యాలయంలో ఏఎల్ఓ శాస్త్రి కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు రామిశెట్టి నరసింహారావు,తొగర సామెల్, కాటూరి సతీష్,చిత్తారి వెంకన్న,మోరె వెంకటేశ్వర్లు, సనప అశోక్,లాలు, ఎల్లయ్య, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో ఛత్తిస్ ఘడ్ వలస కూలీలు?

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** మండలంలోని కాకర్ల గ్రామానికి చెందిన ఓ రైతుకు చెందిన పొలం పనుల కొరకు వచ్చిన ఛత్తిస్ ఘడ్ వలస కూలీల లోని నలుగురిని కొత్తగూడెం పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం ? కాకర్ల రైతుకు ప్రక్కనే ఉన్న శంబునిగూడెం వద్ద పొలం ఉంది.అ పొలంలొ మిర్చి కోసేందుకు ఛత్తిస్ ఘడ్ నుంచి వచ్చిన వారిలో అనుమానిత వ్యక్తులు ఇద్దరు ఆడ,ఇద్దరు మగ ఉన్నారన్న సమాచారంతో శంభుని గూడెం గ్రామానికి కొత్తగూడెం పోలీసులు వచ్చి అదుపులోకి తీసుకుని వెళ్లారని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సివుంది.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–అకాల వర్షాలతో నష్టపోయిన పంట రైతులకు నష్టపరిహారం చెల్లించాలి ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ నాగ భవానికి వినతి పత్రం సోమవారం అందజేసినట్లు తెలిపారు.రాష్ట్ర నాయకులు నాయిని రాజు. మాట్లాడుతూ , అకాల వర్షంతో చేతికొచ్చిన మొక్కజొన్న కింద పడిపోవటం జరిగిందని,ఆరబోసిన మిర్చి తడిసి ముద్దయి పోయిందని,వాటిని అంచనా వేసి మొక్కజొన్న ఎకరానికి 30 వేల రూపాయలు,మిర్చి ఎకరాకు లక్ష రూపాయలు ఇవ్వాలని, రైతుల పంటలు తడిసిపోకుండా,టార్ పాలిన్ పట్టా ఉచితంగా ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ డివిజన్ నాయకులు జరుపుల సుందర్, మండల నాయకులు. ఏనుటి నాగయ్య,పంతులు. లింగ,సీతారాములు, కుక్క ముడి ప్రసాద్ ,గుగులోతు మదర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్గా యువ న్యాయవాది యాస యుగంధర్



కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )– తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టి పి సి సి ) రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్గా యువ న్యాయవాది యాస యుగంధర్ నియమితులయ్యారు. ఈ నియామకాన్ని రాష్ట్ర లీగల్ సెల్ కమిటీ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. యుగంధర్ నియామకంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ లీగల్ చైర్మన్ వెల్లంకి వెంకటేశ్వరరావు మరియు న్యాయవాదులు మహమ్మద్ సాధిక్ పాషా,తోట మల్లేశ్వరరావు, ఎర్రపాటి కృష్ణ, గడిపల్లి మహేష్, వేల్పుల సుధాకర్, మారపాక రమేష్, లక్కినేని సత్యనారాయణ, పిట్టల రామారావు, మేకల దేవేంద్ర, ఉప్పుశెట్టి సునీల్ కుమార్, డి.సమంత్, ఎస్.కె. అంకుష్ పాషా, వడ్లకొండ హరి ప్రసాద్, మెండు రాజమల్లు, దూడ%శీ% మురళీకృష్ణ, వేముల మధుకర్, తదితరులు అభినందనలు తెలిపారు.

# చీకటి కార్తీక్ ను సన్మానించిన ఐవైసి లక్ష్మిదేవిపల్లి అధ్యక్షులు ఈశ్వర్ బృందం

చుంచుపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )– యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ ను లక్ష్మిదేవిపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జల్లారపు ఈశ్వర్ ఆధ్వర్యంలో యువత మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చీకటి కార్తీక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రాష్ట్ర ఐవైసి అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, సారథ్యంలో ప్రతి ఒక్క కార్యకర్త సైనికులు లాగా పనిచేయాలని చెప్పారు. జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ అధ్యక్షతన మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటుగా, తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని జల్లారపు ఈశ్వర్ అన్నారు. ఆయన వెంట జల్లారపు నిరంజన్, నవీన్ కృష్ణ, శేఖర్, శివ, రవి, ఈశ్వర్, గణేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
మంగళవారం 04, మార్చి 2025

# మండల అధికారులకు జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం

**- తహశీల్దార్,ఎంపిడిఓ లను కలసిన జెడబ్ల్యుజెయు సభ్యులు**



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** –మండల అధికారులను వారి వారి కార్యాలయాల్లో సోమవారం జూలూరుపాడు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్(జెడబ్ల్యూజేయు) సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసారు.మండల తాహశీల్దార్ కె స్వాతిబిందు,ఎంపీడీఓ దగ్గుల కరుణాకర్ రెడ్డి లకు మండల వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ సంఘ సభ్యులకు పలు సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందించారు.కొన్ని సంవత్సరాల నుండి జర్నలిస్టు వృత్తిని ఎంచుకుని పనిచేస్తున్న మండల వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు,ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.కొత్త రేషన్ కార్డులు ఇతర ప్రభుత్వ పథకాలు జర్నలిస్టులకు అదేవిధంగా చూడాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.జూలూరుపాడు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యుల వినతి పత్రానికి స్పందించిన మండల అధికారులు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు ఉరిమెళ్ల పూర్ణచంద్రరావు,ఉపాధ్యాక్షులు మోదుగు ప్రభాకర్,కార్యదర్శి బండ్ల వెంకట్, సహాయ కార్యదర్శి షేక్ సిద్ధిఖ్,కోశాధికారి సవడం వెంకటేశ్వర్లు,యూనియన్ సభ్యులు ఆరెబోయిన కృష్ణ ప్రసాద్(కెపి),మోదుగు ఆదాం,భూక్య రత్నకుమార్ పాల్గొన్నారు.



# ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులతోటి సంబంధం లేని పనులు చేయించడం మానుకోవాలి

**- టి యూ సి ఐ డిమాండ్**



కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )– వీరబాబు పరిస్థితికి ఏరియా సెక్యూరిటీ అధికారులే బాధ్యత వహించాలి, అతను పూర్తిగా కోలుకునేంత వరకు వైద్యం చేయించి, వేతనం కట్టించాలి. టి యు సి ఐ అనుబంధ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి పెద్ద బోయిన సతీష్ డిమాండ్ చేశారు . సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల తోటి డ్యూటీ కి సంబంధంలేని పనులు చేయించడం మానుకోవాలని, వీరబాబు పరిస్థితికి ఏరియా సెక్యూరిటీ అధికారులే బాధ్యత వహించాలని, అతను కోలుకునేంతవరకు వైద్యం చేయించి, వేతనం కట్టించాలని టి యు సి ఐ అనుబంధ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి పెద్ద బోయిన సతీష్ డిమాండ్ చేశారు. సోమవారం కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో వీరబాబుని పరామర్శించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు డ్యూటీ కి సంబంధం లేని పనులు చెప్పి సింగరేణి ఏరియా సెక్యూరిటీ అధికారులు చేయిస్తున్నారని, ఇది సరైనది కాదని అన్నారు. ఆపరేషన్ చేయించుకున్న మనిషి అని కూడా చూడకుండా వీరబాబు చేత అలాంటి పనులు చేయించి అతని ఆపరేషన్ కుట్లు పికిలి అతనికి రక్తస్రావం కావడానికి కారకులు కావడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ఏరియా సింగరేణి అధికారులు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు డ్యూటీ కి సంబంధం లేని పనులు చేయించడం పట్ల దృష్టి సారించాలని, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు వీరబాబు కి తగిన న్యాయం చేయాలని ఇలాంటి సంఘటనలు మరొకసారి పునరావతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సెక్యూరిటీ అధికారులను కోరారు. వీరబాబుని పరామర్శించిన వారిలో మణుగూరు ఏరియా కార్యదర్శి సంజీవరెడ్డి. నాయకులు సతీష్. విజయ్. మాస్ లైన్ జిల్లా నాయకులు బానోత్ ధర్మ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ ప్రాంత సమగ్రాభివృద్ధిపై ఎమ్మెల్యే కూనంనేని ప్రత్యేక శ్రద్ధ

**ం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం**
**–సీపీఐ కేశ్వాపురం శాఖా మహాసభ, నూతన కమిటీ ఎన్నిక**



పాల్వంచరూరల్ ,సూర్య (మేజర్ న్యూస్ )– పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పునరుద్ఘాటించారు. సోమవారం కేశ్వాపురం లోసీపీఐ శాఖమహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐది వందేళ్ల చరిత్ర అని మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా ప్రజాక్షేత్రంలో మనగలుగుతామన్నారు. నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవలందించేందుకు పురుడుపోసుకున్న పార్టీకి ప్రతినిధులుగా పనిచేయడం అదృష్టంగా కార్యకర్తలు భావించాలన్నారు. పాల్వంచ మండలంలో సిపిఐకి ఎదురులేదని, ఇది ప్రజలకు అందించిన సేవల ఫలితమేనన్నారు. ప్రజా సమస్యల పరిస్కారంకోసం, పార్టీ పటిష్ఠతకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని, స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నియోజకవర్గని అన్ని విధాల అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి పంచాయతీలో సిపిఐకు ప్రాతినిధ్యం వచ్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో.సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, సిపిఐ శాఖ నాయకుల. ఆంగోత్ కృష్ణ. వీరన్న దారవత్ శ్రీనివాసరావు అంగోత్ రంగా ఆ.శీను మాలోత్ పద్మ, అంగోత్ రంగమ్మ ,తదితరులు పాల్గొన్నారు. అనంతరం 11మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా అంగోత్ శ్రీనివాసరావు సహాయ కార్యదర్శిగా తేజావత్ సుధాకర్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన దొండపాటి వాసు





జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–మండలంలోని వెంగన్నపాలెం గ్రామంలో ఇటీవల మరణించిన నల్లగట్ల సత్యదేవి కుటుంబాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దొండపాటి శ్రీనివాస్(వాసు) పరామర్శించారు.సత్యదేవి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి దిలీప్ కుమార్ ను పరామర్శించారు.అనంతరం సూరారం గ్రామంలో అనారోగ్య సమస్యతో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భానోత్ ధర్మాను పరామర్శించారు.ధర్మ త్వరగా కోలుకోవాలని దొండపాటి వాసు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల నాగరాజు,మైనారిటీ నాయకులు ఎస్ కె మహబూబ్,ఇడుపుల రాజు,మిరియాల కిరణ్ కుమార్,అభి తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ రిసోర్స్ పై అవగాహనా సదస్సు



కొత్తగూడెం మున్సిపాలిటీ ,సూర్య (మేజర్ న్యూస్)– డిఆర్డిఓ ఆధ్వర్యంలో విద్యార్థులకు యూనిఫామ్ లు కుట్టుటకు గాను కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ కు రెండు రోజుల జిల్లా స్థాయి అవగాహనా సదస్సు ఏర్పాటు చేయడమైనది. ఈ సదస్సు లో కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ కు బల్క్ కటింగ్, స్టిచింగ్, క్లోత్ లో రకములు, క్లోత్ పన్నాలు, కొలతలు తీసుకునే విధానం, కాజా, గుండీ లు కుట్టే మెషిన్స్ పై శిక్షణ ఇవ్వటం జరిగింది.

# ఇ.డబ్ల్యు.ఆర్.సి. శిక్షణను సందర్శించిన అదనపు కలెక్టర్

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)– కొత్తగూడెం, ప్రగతి మైదానం నందు స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ స్కీం ద్వారా కొత్తగూడెం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నందు నిర్వహిస్తున్న ఇ.డబ్ల్యు.ఆర్.సి. శిక్షణను అదనపు కలెక్టర్ విద్య చందన సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రైనింగ్ అవుతున్న నిరుద్యోగ గిరిజన యువతతో శిక్షణ, కాల వ్యవధి, శిక్షణలో ఉండే అంశాలపై చర్చించారు. తగు సూచనలు చేసేరు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు హాస్టల్ లో ఉండాలని, సమయానికి హాజరుకావాలని, క్రమ శిక్షణతో ఉండాలని, హాజరు తక్కువగా ఉన్నవాళ్లను శిక్షణ నుండి తొలగించడం జరుగుతుందని ఆదేశించారు. శిక్షణ పూర్తి అయిన వారికి ప్రైవేటు కంపెనీలలో ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు.



సూర్య
www.suryaa.com
మంగళవారం 04, మార్చి 2025

# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా పటిష్ట చర్యలు

**-రాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలి**
**-ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు**
**-రిజర్వాయర్ ల నుండి విడుదల చేసే నీటిని సమర్ధవంతంగా వినియోగించాలి**
**-యాసంగి సాగు నీటి సరఫరా , గురుకులాల సందర్శన పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి**







కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-యాసంగి పంటలో చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగు నీరు అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.సోమవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి యాసంగి సాగు నీటి సరఫరా , నీటి పారుదల శాఖ పని తీరు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐ డి ఓ సి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పంట పొలాలకు చేరేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని సిఎస్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. భారీ నీటి పారుదల శాఖ పరిధిలోని రిజర్వాయర్లలో అవసరమైన మేర సాగునీరు అందుబాటులో ఉందని, పంటలకు సమృద్ధిగా నీరు విడుదల చేయడం జరుగుతుందని, విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు సమర్ధవంతమైన పర్యవేక్షణ చేయాలని అన్నారు.యాసంగి లో 77 లక్షల ఎకరాలలో సాగు జరుగుతోందని, ముఖ్యంగా వరి పంట 54.82 లక్షల ఎకరాల సాగు జరిగిందని, గత సంవత్సరం కంటే 2 లక్షల 70 వేల ఎకరాలు వరి, లక్ష ఎకరాల మొక్కజొన్న పంట అధికంగా పండుతుందని అన్నారు. సిద్దిపేట, జనగామ, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, వనపర్తి మొదలగు జిల్లాలో కొన్ని సమస్యలు ఉన్నాయని వీటిని పక్కగా పర్యవేక్షిస్తూ పొలాలు ఎండిపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు రాక పోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల కొంత మేరకు రైతులు ఇబ్బందులకు గురి కావడం గమనించామని అన్నారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. ఎస్సారెస్పీ, ఎస్సారెస్పీ స్టేజి 2, నాగార్జున సాగర్, ఏఎంఆర్ లిఫ్ట్ , కల్వకుర్తి , ఇతర ప్రాజెక్టుల కింద నిర్దేశిత పంట పొలాలకు సాగునీరు అందాలని సీఎస్ తెలిపారు. రాబోయే 10 రోజుల్లో క్షేత్రస్థాయి నుంచి వచ్చే డిమాండ్ అనుగుణంగా సాగునీరు విడుదల చేస్తూ రైతుల పొలాలు ఎండిపోకుండా కాపాడాలని సిఎస్ ఆదేశించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎక్కడ లోటు రాకుండా చూసుకోవాలని సీఎస్ డిస్కం అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న పీక్ డిమాండ్ కు మరో 10 నుంచి 15 శాతం పెరిగినా తట్టుకునెలా విద్యుత్ వ్యవస్థ సన్నద్ధంగా ఉండాలని సీఎస్ పేర్కొన్నారు. సాగు నీరు సరఫరా, పంటల పరిస్థితుల పై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు స్పందించాలని, రైతులు ఆందోళనకు గురికాకుండా సమృద్ధిగా సాగు నీటి సరఫరా అవుతుందని భరోసా కల్పించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని అన్నారు. రాబోయే 10 రోజులపాటు వ్యవసాయ శాఖ అధికారులు ఫీల్డ్ లెవెల్ లో రైతులతో సంప్రదింపులు జరుపుతూ ఉండాలని అన్నారు. సాగు నీరు ఇబ్బందులు ఏర్పడే జిల్లాలలో మండలాల వారీగా తహసిల్దార్, నీటిపారుదల శాఖ ఇంజనీర్, వ్యవసాయ అధికారితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా పర్యటించాలని అన్నారు.రాష్ట్రంలో ఉన్న గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్ ల తనిఖీ తర్వాత పరిస్థితులలో మార్పులు వచ్చాయని, పిల్లలకు అందించే ఆహార నాణ్యత పెరిగిందని, కామన్ మెన్యూ డైట్ పక్కాగా అమలు అవుతుందని అన్నారు. సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ నిషేధం సంబంధించి ప్రజలను భాగస్వామ్యం చేస్తూ చర్యలు తీసుకోవాలని సిఎస్ తెలిపారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్సి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఎంపీడీసీఎల్ మహేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రాత్మక ఒప్పందం, సింగరేణి విస్తరణలో గొప్ప ముందడుగు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**- సింగరేణి - ఆర్ వీ యూ ఎన్ ఎల్ ఆధ్వర్యంలో 3100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు**
**-1500 మెగావాట్ల సోలార్, 1600 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ల ఏర్పాటు**
**- రాజస్థాన్ విద్యుత్ సంస్థ తో కలిసి సంయుక్తంగా ఏర్పాటుకు చారిత్రాత్మక ఒప్పందం**



కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )-136 ఏళ్ల సింగరేణి చరిత్రలో మరో గొప్ప వ్యాపార విస్తరణకు నాంది పడింది. రాష్ట్ర ప్రభుత్వ చొరవతో తొలిసారిగా ఇతర రాష్ట్రంలోని విద్యుత్ సంస్థతో కలిసి సంయుక్తంగా 3100 మెగావాట్ల సోలార్, థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ముందడుగు వేసింది. సోమవారం రాజస్థాన్ లోని జైపూర్ లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాజస్థాన్ ఇంధన శాఖ మంత్రి హీరాలాల్ నగర్ సమక్షంలో సింగరేణి, రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ అధికారులు ఈ మేరకు కీలక ఒప్పందం చేసుకున్నారు.ఈ ఒప్పందం ఒక చరిత్రాత్మక ఘట్టమని, త్వరలోనే ఇది కార్యాచరణలోకి వస్తోందని, సింగరేణి వ్యాపార విస్తరణ, సుస్థిర భవిష్యత్ కోసమేనని భట్టి విక్రమార్కమల్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అపార బొగ్గు నిల్వలతో థర్మల్ విద్యుత్కు నిలయంగా.. రాజస్థాన్ రాష్ట్రం సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా దేశంలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నాయన్నారు. పురోగతి పంథాలో సాగుతున్న ఈ రెండు రాష్ట్రాలు తమ భౌగోళిక పరిస్థితులను అవకాశాలుగా మలచుకోవడానికి పరస్పర సహకారంతో ముందుకు రావడంతో దేశ ఇంధన రంగంలో విప్లవాత్మకమైన మార్పునకు శ్రీకారం చుట్టినట్లు అయిందన్నారు.తెలంగాణ - రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడంలో ఈ ఒప్పందం కీలకంగా మారనుందన్నారు. ఇరు సంస్థలు జాయింట్ వెంచర్ కంపెనీగా ఏర్పడి 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ను, 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేయనున్నాయని, పెరుగుతున్న దేశ విద్యుత్ అవసరాలకు ఈ ఒప్పందం ఎంతో దోహదపడనున్నదని పేర్కొన్నారు. ముఖ్యంగా వినియోగదారులకు చవకైనా విద్యుత్తు అందించగలమన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం ఈ ఒప్పందం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజస్థాన్ రాష్ట్ర ఇంధన శాఖ అడిషన్ చీఫ్ సెక్రటరీ అలోక్, తెలంగాణ రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, సింగరేణి డైరెక్టర్ డి.సత్యనారాయణ రావు పాల్గొన్నారు.

## అఖిలపక్ష రైతు సంఘాలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతులు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్



ఖమ్మం (సూర్య బ్యూరో):రైతులు పండించిన మిర్చి పంటకి గిట్టుబాటు ధర లేక అవస్థలు పడుతున్న రైతన్నకి ధైర్యాన్ని ఇవ్వడానికి నేడు ఖమ్మం జిల్లాలో అఖిలపక్ష రైతు సంఘాలు ఏర్పాటు చేసిన రైతులు ధర్నా కార్యక్రమంలోఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బి.ఆర్. ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ , రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, బొమ్మెర రామ్మూర్తి , వీరు నాయక్ తో కలిసి రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతు ధర్నాలో పాల్గొన్నారు. మిర్చి రైతులకు న్యాయం చేయాలని కోరుతూ, ఖమ్మంలో మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తాతా మధుసూదన్ మాట్లాడుతూ, మిర్చి రైతులకు సరైన మద్దతు ధర లభించేందుకు కృషి చేయాలని, క్వింటాల్కు రూ. 25,000 మద్దతు ధర ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సమస్యలపై సమగ్రంగా పరిశీలించేందుకు ప్రత్యేక కమిటీను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే, మిర్చి రైతుల తరఫున భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ పోరాటం చేస్తుందని ఎమ్మెల్సీఖమ్మం జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ స్పష్టం చేశారు. రైతుల శ్రేయస్సు కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, ఈ డిమాండ్లను నెరవేర్చే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ ధర్నాలో బీఆర్ఎస్తో పాటు వివిధ రాజకీయ పార్టీల నేతలు, రైతు సంఘాల ప్రతినిధులు, మిర్చి రైతులు పాల్గొన్నారు. మిర్చి రైతుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సి .పి. ఐ, సి.పి.ఎం,బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, రైతులు రైతు అనుబంధ నాయకులు పాల్గొన్నారు.

